# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

4th ANNIVERSARY CELEBRATIONS

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 13 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 12/ పేజీలు : 8 / వెల : రూ.5/-





తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై ఫోకస్..




## ఫ్రాన్స్‌లో భారత నూతన కాన్సులేట్‌ను
# ప్రారంభించిన ప్రధాని మోదీ

- కామన్వెల్త్ వార్ గ్రేవ్స్ కమీషన్‌చే దీని నిర్వహణ బాధ్యతలు తీసుకుంది
- ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగినట్లు పీఎంఓ వెల్లడి
- ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ, ప్రాంతీయ సమస్యలపై చర్చలు

2 లో

ఫ్రాన్స్‌లోని మార్సెయిల్‌లో భారత నూతన కాన్సులేట్‌ను ప్రధాని మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. అంతకు ముందు మేక్రాన్‌తో కలిసి భారత అమరవీరులకు మోదీ నివాళులు అర్పించారు. మొదటి ప్రపంచ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన భారత సైనికుల త్యాగాలకు గుర్తుగా గతంలో ఆ దేశ ప్రభుత్వం మార్సెయిల్ ప్రాంతంలో యుద్ధ స్మారకం నిర్మించింది. కామన్వెల్త్ వార్ గ్రేవ్స్ కమీషన్‌చే దీని నిర్వహణ బాధ్యతలు తీసుకుంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగినట్లు పీఎంఓ వెల్లడించింది. ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ, ప్రాంతీయ సమస్యలపై చర్చలు జరిపినట్లు పేర్కొంది. సాంకేతికత, రక్షణ, పౌర అణుఇంధనం, అంతరిక్షం తదితర రంగాల్లో పరస్పరం సహకరించుకోవాలని అంగీకారానికి



## తెలంగాణాలో బర్డ్‌ఫ్లూ
# టెర్రర్..!!

- చికెన్ పేరు వింటేనే చమట్లు పడుతున్నాయిగా.. ఇంతకీ ఏంటీ వైరస్..?
- బర్డ్ ఫ్లూ ఇది చైనా బ్రీడేనండోయ్..
- ఈ వైరస్ సోకిన పక్షుల శ్వాసకోశ స్రావాలు, రక్తంతో వ్యాప్తి చెందుతుంది
- చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే ఈ వైరస్ మనుషులకు సోకే అవకాశం
- ప్రస్తుతం మనుషులకు ప్రమాదం తక్కువగా ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు
- ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ఈ బర్డ్‌ఫ్లూ హడలెత్తిస్తోంది

2

తెలంగాణ సరిహద్దుల్లో 24 చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే మూడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసింది. ఏపీ నుంచి తెలంగాణకు వస్తున్న కోళ్ల వాహనాలను అధికారులు వెనక్కి పంపుతున్నారు. రాష్ట్రంలో కొన్ని రోజులు చికెన్ తినవద్దని, జిల్లా కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.


## ఆ గ్రామాలపై సీఎం...
# స్పెషల్ ఫోకస్..!!

### సమస్యల పరిష్కారం దిశగా అడుగులు

వివాదాస్పద కొటియా గ్రామాలపై చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఏళ్ల తరబడి నానుతూ వస్తున్న సమస్యకు పరిష్కారం దిశగా అడుగులేస్తోంది. అయితే ఏపీ విజ్ఞప్తితో కేంద్రం చొరవ చూపుతుందా? పట్టువిడిచేలా ఒడిశాను ఒప్పిస్తుందా? అసలు గిరిజన గూడేలా గోడేంటి? ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో కొటియా గ్రామాలపై ఏపీ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఈ మధ్య కొటియా గ్రామాల్లో అభివృద్ధి పనులను ఒడిశా అడ్డుకుంది. ఈ సమస్య మళ్లీ పునరావృతం కాకూడదన్న ఉద్దేశంతో.. మంత్రి గుమ్మడి సంధ్యారాణి మ్యాటర్‌ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఒడిశా ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని భావిస్తున్నారు చంద్రబాబు.


- వివాదాస్పద కొటియా గ్రామాలపై చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది
- ఏళ్ల తరబడి నానుతూ వస్తున్న సమస్యకు పరిష్కారం దిశగా అడుగులేస్తోంది
- ఏపీ విజ్ఞప్తితో కేంద్రం చొరవ చూపుతుందా? పట్టువిడిచేలా ఒడిశాను ఒప్పిస్తుందా?
- ఈ మధ్య కొటియా గ్రామాల్లో అభివృద్ధి పనులను ఒడిశా అడ్డుకుంది
- కొటియా గ్రామస్తులందరికీ.. ఒడిశా ప్రభుత్వం రేషన్ కార్డులు, ఓటరు కార్డులిచ్చింది
- ఏపీ సంక్షేమ పథకాలన్నీ ఇక్కడ అమలవుతున్నాయి
- రెండు రాష్ట్రాలూ కొటియా గ్రామాలు తమవంటే తమవని క్లైయిమ్ చేసుకుంటున్నాయి
- ఒడిశా, ఏపీ రాష్ట్రాలుగా అవతరించాక కూడా సమస్య అలాగే ఉంటూ వచ్చింది
- ఈ సమస్య మళ్లీ పునరావృతం కాకూడదన్న ఉద్దేశంతో..
- మంత్రి గుమ్మడి సంధ్యారాణి మ్యాటర్‌ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు
- ఒడిశా సీఎంతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని భావిస్తున్నారు చంద్రబాబు

2



కొటియా గ్రామాలు కొండలపై ప్రశాంతంగా కొలువుదీరిన గిరిశిఖర గ్రామాలు.. నిజానికి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రాంతాలు.. విజయనగరం జిల్లా సాలూరు నుంచి సరిగ్గా 50 కిలోమీటర్ల దూరం. నగరం నుంచి దూరంగా విసిరి వేయబడినట్టుండే గిరిజన గూడేలు. ఈ గ్రామాల కోసమే ఒడిశా పట్టుబడుతోంది.. వీటిని ఎలాగైన సొంతం చేసుకోవాలని ఆరాటపడుతోంది. సరిహద్దులు దాటొచ్చి ఏపీలోకి చొచ్చుకొచ్చి ఈ 21 గ్రామాలపై తన అధికారాన్ని బలవంతంగా రుద్దుతోంది. అభివృద్ధి పేరుతో దురాక్రమణ చేస్తోంది. ఏపీ చేపట్టే అభివృద్ధి పనులను అడ్డుకుంటుంది.

## ఉద్యోగులకు ఒకటో తేదీనే...
# జీతాలు..!!



### ఏపీ సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- ఆర్థిక శాఖపై ఏపీ సీఎం చంద్రబాబు ఫోకస్ పెట్టారు
- రాష్ట్రానికున్న అప్పుల లెక్కలపై చంద్రబాబు ఆరా..
- పెండింగ్ బిల్లులు ఎంత మొత్తంలో ఉన్నాయనే అంశంపై అధికారులతో చర్చలు
- 22 వేల కోట్ల రూపాయల పాత బకాయిలు చెల్లిస్తున్నాం...
- రాష్ట్రం బాధల్లో ఉన్న ముందుకు వెళ్తున్నాం.. బకాయిలు చెల్లిస్తున్నాం..
- ఇక, ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వాల్సిందే..
- ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆర్థిక సంబంధం లేని సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- కార్యదర్శులు అప్పుడప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- ఇక డీఎస్సీ అభ్యర్థులకు బిగ్ అలర్ట్ ఇచ్చారు చంద్రబాబు ముఖ్యమంత్రి
- ఇప్పటికే ఏపీలో డీఎస్సీ కోసం లక్షలాది మంది అభ్యర్థులు ఎదురుచూపులు
- త్వరలో మెగా డీఎస్సీ నిర్వహించాలని అధికారులను చంద్రబాబు ఆదేశం
- దెబ్బతిన్న రోడ్లను బాగుచేసే ప్రక్రియ మొదలు పెట్టాలి
- పూర్తి నాణ్యతతో రోడ్ల మరమ్మతులు జరపాలి
- ఈ నెలాఖరులోగా రోడ్లపై గుంతలు లేకుండా చేస్తాం : సీఎం చంద్రబాబు

2 లో

ఏపీలో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు సీఎం చంద్రబాబు. ఈ క్రమంలో డీఎస్సీ అభ్యర్థులకు బిగ్ అలర్ట్ ఇచ్చారు.

ఆర్థిక శాఖపై ఏపీ సీఎం చంద్రబాబు ఫోకస్ పెట్టారు. ఈ నెలలో బడ్జెట్ 2025-26 కూడా ఉండడంతో ఆర్థిక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో ఆర్థిక శాఖపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చించారు. రాష్ట్రానికున్న అప్పుల లెక్కలపై చంద్రబాబు ఆరా తీశారు. పెండింగ్ బిల్లులు ఎంత మొత్తంలో ఉన్నాయనే అంశంపై అధికారులతో చర్చించారు. 22 వేల కోట్ల రూపాయల పాత బకాయిలు చెల్లిస్తున్నామన్నారు. రాష్ట్రం బాధల్లో ఉన్న ముందుకు వెళ్తున్నాం.. బకాయిలు చెల్లిస్తున్నామని తెలిపారు. ఇక, ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వాల్సిందేనని ఆదేశించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆర్థిక సంబంధం లేని సమస్యలను వెంటనే పరిష్కరించాలని డబ్బులు లేవని పనులు ఆపొద్దన్నారు. కార్యదర్శులు అప్పుడప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. ఇక డీఎస్సీ అభ్యర్థులకు బిగ్ అలర్ట్ ఇచ్చారు చంద్రబాబు. ఇప్పటికే ఏపీలో డీఎస్సీ కోసం లక్షలాది మంది అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో త్వరలో మెగా డీఎస్సీ

## భక్తుల మనోభావాలు కాపాడాలన్నదే
# నా ఆవేదన..!!

### పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు..

- తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంలో దోషులను అరెస్ట్ చేయడం సంతోషకరం
- భవిష్యత్తులో కూడా ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత ఉంది
- కేరళలోని శ్రీ అగస్త్య మహర్షి ఆలయ సందర్శన అనంతరం మీడియాతో పవన్
- తిరుమల లడ్డూ కల్తీ ఘటన దురదృష్టకరం
- భక్తుల మనోభావాలు గాయపడకూడదు అన్నదే తన ఆవేదన
- మళ్లీ భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకూడదు అన్నదే తన బలమైన ఆకాంక్ష
- దక్షిణ భారతదేశ ఆలయాల యాత్రకు శ్రీకారం చుట్టిన పవన్ కళ్యాణ్
- తిరుమల బాలాజీకి దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఉన్నారు
- భవిష్యత్తులో కూడా తిరుమల తిరుపతి దేవస్థానం విషయంలో జాగ్రత్తలు పాటించాలి
- ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

2 లో

దక్షిణ భారతదేశ ఆలయాల యాత్రకు శ్రీకారం చుట్టిన పవన్ కళ్యాణ్ బుధవారం కేరళలోని చొట్టనిక్కరలో ఉన్న శ్రీ ఆగస్త్య మహర్షి ఆలయం, అగస్త్య ఆశ్రమం సందర్శన అనంతరం మీడియాతో మాట్లాడారు. తిరుమల బాలాజీకి దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఉన్నారు. తిరుమలకు వచ్చే భక్తులు ఎంతో నమ్మకంగా, ఆధ్యాత్మిక చింతనతో వస్తుంటారని తెలిపారు.



తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంలో దోషులను అరెస్ట్ చేయడం సంతోషకరమని.. భవిష్యత్తులో కూడా ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత ఉందంటూ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కేరళలోని శ్రీ అగస్త్య మహర్షి ఆలయ సందర్శన అనంతరం మీడియాతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్..

# ఆ గ్రామాలపై సీఎం స్పెషల్ ఫోకస్..!!

**(మొదటిపేజి తరువాయి)** కొటియా గ్రామస్తులందరికీ.. ఒడిశా ప్రభుత్వం రేషన్ కార్డులు, ఓటరు కార్డులిచ్చింది. వాళ్లకి అక్కడి ప్రభుత్వ పథకాలన్నీ అందుతున్నాయి. విచిత్రం ఏంటంటే.. అక్కడి వాళ్లంతా ఏపీ ప్రజలు. వాళ్లకి ఏపీ రేషన్ కార్డులు, ఓటరు కార్డులు కూడా ఉన్నాయి. ఏపీ సంక్షేమ పథకాలన్నీ ఇక్కడ అమలవుతున్నాయి. ఇటు ఏపీ, అటు ఒడిశా.. రెండు రాష్ట్రాలూ కొటియా గ్రామాలు తమవంటే తమవని క్లెయిమ్ చేసుకుంటున్నాయి. బ్రిటీష్ ప్రభుత్వ హయాంలో సర్వే చేయగా.. 101 గ్రామాలు సమస్యాత్మకంగా ఉన్నట్టు గుర్తించాయి. తర్వాత ఇందులో



79 గ్రామాలు ఒడిశాలో విలీనం అయినప్పటికీ.. 22 గ్రామాల సంగతి మాత్రం ఎటూ తేల్చలేకపోయారు. ఒడిశా, ఏపీ రాష్ట్రాలుగా అవతరించాక కూడా సమస్య అలాగే ఉంటూ వచ్చింది. సమస్య సుప్రీంకోర్టుకు చేరినా పరిష్కారానికి నోచుకోలేకుండా పోయింది. కొటియా గ్రామాల సమస్యకు ఎండ్‌కార్డ్ వేయాలన్న పట్టుదలతో ఉన్నారు సీఎం చంద్రబాబు. రెండుచోట్ల ఎన్‌డీఏ ప్రభుత్వం ఉండటంతో చర్చలతో పరిష్కారం దొరుకుతుందన్న ఆశాభావంతో ఉన్నారు. లేదంటే మ్యాటర్‌ని ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్న భావిస్తున్నారట.

## ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు..!!

**(మొదటిపేజి తరువాయి)** నిర్వహించాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. మరోవైపు ఆర్ అండ్ బీపై కూడా అధికారులతో సమీక్ష నిర్వహించారు చంద్రబాబు. ఏపీలో రోడ్లపై గుంతలు కనిపించకూడదు అధికారులకు సూచించారు. నాలుగేళ్లలో రహదారులు మొత్తం బాగు పడాలని.. గతంలో రోడ్లపై వెళ్లాలంటే భయం వేసేది.. త్వరలో ఆ గుంతలు లేకుండా చేయాలని ఆదేశించారు. దెబ్బతిన్న రోడ్లను బాగుచేసే ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదేశించారు. పూర్తి నాణ్యతతో రోడ్ల మరమ్మతులు జరపాలన్నారు. ఈ నెలాఖరులోగా రోడ్లపై గుంతలు లేకుండా చేస్తామని సీఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు.

## ఫ్రాన్స్‌లో భారత నూతన కాన్సులేట్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

**(మొదటిపేజి తరువాయి)** వచ్చినట్లు సమాచారం. ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ మంగళవారం పారిస్ వేదికగా జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి సహ అధ్యక్షుడిగా వ్యవహరించారు. పలు దేశాల అధినేతలు, టెక్ రంగ నిపుణులను ఉద్దేశించి ప్రసంగించారు. నేటితో ఫ్రాన్స్ పర్యటనను ముగించుకొని.. సాయంత్రానికి అమెరికాకు చేరుకోనున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అవుతారు. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి భేటీ కానున్న ప్రధాని మోదీ.. పలు అంశాలపై చర్చలు జరిపే అవకాశముంది. పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో మోదీ అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఒక్క బడి కూడా మూసేయం..

**ఇద్దరు పిల్లలున్నా కొనసాగిస్తాం: పాఠశాల విద్యాశాఖ సంచలన నిర్ణయం**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి సర్కార్ వరుస నిర్ణయాలతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను సమూలంగా మార్చే దిశగా ఒడిఒడిగా అడుగులు వేస్తుంది. ఈ క్రమంలో గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 117ను ఈ నెలాఖరు నాటికి పూర్తిగా రద్దు చేస్తామని ఇప్పటికే పాఠశాల విద్య డైరెక్టర్ విజయరామరాజు స్పష్టం చేశారు. తాజాగా మరో సంచలన ప్రకటన చేశారు..**

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై పాఠశాల విద్య డైరెక్టర్ విజయరామరాజు షాకింగ్ కామెంట్స్ చేశారు. ఒక్క ప్రభుత్వ పాఠశాలను కూడా



మూసేయడం జరగదనీ, అన్నీ కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఇద్దరు విద్యార్థులు చదువుతున్నా ఆ బడిని కొనసాగిస్తామనీ, వాటికీ ఉపాధ్యాయులను కేటాయిస్తామని ఆయన వెల్లడించారు. అవసరమైతే గ్రామస్థులందరూ నిర్ణయం తీసుకొని, ఒకరిద్దరు విద్యార్థులను అదే పంచాయతీలోని ఆదర్శ పాఠశాలకు పంపించుకోవడానికి కూడా అవకాశం కల్పిస్తామని ఆయన సూచించారు. ఈ మేరకు విజయవాడలో సమగ్ర శిక్షా అభియాన్ కార్యశాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన వెల్లడించారు. మరోవైపు జీవో-117 రద్దుకు ప్రత్యామ్నాయ కసరత్తు కొనసాగుతోందని అన్నారు. ఫిబ్రవరి చివరి నాటికి ఈ కసరత్తును పూర్తిచేసి జీవో 117 పూర్తిగా రద్దు చేస్తామని ఆయన గతంలోనూ పేర్కొన్నారు. ఆ తర్వాత కొత్తగా జారీచేసే జీవో ఆధారంగా ఏప్రిల్‌లో ఉపాధ్యాయ బదిలీలు ఉంటాయని ఆయన తెలిపారు.

**వలసలున్న ప్రాంతాల్లో ప్రత్యేక పాఠశాలలు ఏర్పాట్లు.. సీఎం చంద్రబాబు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వలసలు ఎక్కువగా ఉండే చోట మహాత్మా జ్యోతిబా ఫులే పాఠశాలలు (మోడల్ స్కూల్స్) ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు బీసీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే రూ.90 కోట్లతో బీసీ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు సచివాలయంలో ఫిబ్రవరి 11న నిర్వహించిన సమావేశంలో బీసీ సంక్షేమశాఖపై సమీక్ష నిర్వహించారు.

**ఫిబ్రవరి 13 నుంచి జేఎల్ కౌన్సెలింగ్..** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అధ్యాపకులుగా ఎంపికైన 1,286 మందికి ఫిబ్రవరి 13 నుంచి 19వ తేదీ వరకు జేఎల్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు తెలిపింది. ఎంపికైన వారందరికీ గన్‌ఫౌండ్రీలోని మహబూబియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ కౌన్సెలింగ్ ఉంటుంది. అదే రోజు పోస్టింగ్ కోసం ఆప్షన్లు ఇచ్చుకోవాల్సి ఉంటుందని పేర్కొంది.

## డీఎస్సీ 2008 అభ్యర్థులకు భారీ ఊరట..

**వారంలో పోస్టింగ్‌లు!**

**2008 డీఎస్సీ బాధితులకు ఎట్టకేలకు ఊరట లభించనుంది. యేళ్లుగా నానుతున్న ఈ వ్యవహారం హైకోర్టు జోక్యంతో గాడినపడింది. దీంతో మరో వారం రోజుల్లో నాటి డీఎస్సీ అభ్యర్థులకు పోస్టింగ్ లు ఇచ్చేందుకు సర్కార్ కార్యచరణ రూపొందిస్తుంది. అయితే ఈ సారైనా ప్రభుత్వం మాటమీద నిలబడుతుందో.. లేదో.. అన్నది వేచిచూడాల్సిందే..**

**హైదరాబాద్, ఫిబ్రవరి 12:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న డీఎస్సీ 2008లో నష్టపోయిన బాధితులకు మరోవారంలో కొలువులు దక్కనున్నాయి. గతంలోనే ఈ మేరకు ప్రకటన ఇచ్చినప్పటికీ దానిని రేవంత్ సర్కార్ నిలబెట్టుకోలేదు. దీంతో మరో మారు డీఎస్సీ





బాధితులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. అయితే ఈ సారైనా ప్రభుత్వం మాటమీద నిలబడుతుందో.. లేదో.. అన్నది వేచిచూడాల్సిందే. అసలు సంగతేమంటే.. డీఎస్సీ-2008లో నష్టపోయిన మొత్తం 1399 మంది అభ్యర్థులకు విద్యాశాఖ వారం రోజుల్లో కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. వారందరినీ సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీ)లుగా నియమిస్తూ ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది. ఉమ్మడి ఏపీలో అప్పట్లో చివరి నిమిషంలో తీసుకున్న నిర్ణయంతో ఉత్తమ మార్కులు సాధించినా.. మెరిట్ జాబితాలో ఉన్నప్పటికీ బీఈడీ అభ్యర్థులు ఉద్యోగాలకు దూరమయ్యారు. దీంతో అప్పటి నుంచి తమకు న్యాయం చేయాలని వారంతా సర్కార్‌తో పోరాడుతూనే ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వారందరికీ కాంట్రాక్టు విధానంలో ఎస్జీటీ ఉద్యోగాలను మినిమం టైమ్ స్కేల్ కింద ఇవ్వాలని 2024 సెప్టెంబరు 24న నిర్ణయం తీసుకుంది. 2008 డీఎస్సీలో నష్టపోయిన వారిలో 2,367 మంది అభ్యర్థులు ఉన్నట్లు పాఠశాల విద్యాశాఖ లెక్కలు తీసింది. ఆ మేరకు వారందరికీ ధ్రువపత్రాల పరిశీలన కూడా చేశారు. రేవంత్ సర్కార్ ఆదేశాల మేరకు వీరందరికి కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలిచ్చేందుకు అధికారులు కూడా ఏర్పాట్లు చేశారు. మరో వారం రోజుల్లో వారికి నియామకపత్రాలు అందజేస్తామని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు గత ఏడాది నవంబర్‌లో ఈవీ నరసింహారెడ్డి ప్రకటించారు కూడా. వీరికి వేతనం కింద నెలకు రూ.31,030 చొప్పున చెల్లించనున్నట్లు తెలిపారు. కానీ ఆ తర్వాత అతీగతీ లేకుండా పోయింది. మళ్లీ దాదాపు రెండు నెలల తర్వాత ఆ ప్రస్తావన మళ్లీ తెరపైకి వచ్చింది. తాజాగా డీఎస్సీ బాధితులందరి ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలని, కాంట్రాక్టు విధానంలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ)గా పని చేస్తామంటూ ధ్రువీకరించాలని విద్యాశాఖ కోరింది. ఇందుకు 1382 మంది అంగీకరించారు. నియామక పత్రాల అందజేతకు సీఎం రేవంత్‌రెడ్డి నెల రోజుల క్రితమే ఆమోదం తెలిపారు. అయితే కొందరు హైకోర్టును ఆశ్రయించగా.. ఉద్యోగాలు ఇవ్వడంపై జాప్యం నెలకొంది. తాజాగా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చేందుకు ఎట్టకేలకు సిద్ధమైంది.

## పదో తరగతి మార్కులతో తపాలా శాఖలో భారీగా ఉద్యోగాలు!

**ఎలాంటి రాత పరీక్షలేదు**

తెలుగు రాష్ట్రాల్లోని పదో తరగతి పాసైన వారికి తపాలా శాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. భారీగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. ఎలాంటి రాత పరీక్ష లేకుండానే కేవలం పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉద్యోగాలకు ఎంపిక చేస్తారు. మొత్తం పోస్టుల సంఖ్య, దరఖాస్తు విధానం వంటి ఇతర వివరాలు ఇక్కడ తెలుసుకోవచ్చు.. దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ పోస్టల్ సర్కిళ్లలో భారీగా ఉద్యోగాల భర్తీకి తాజాగా ఇండియా పోస్ట్ నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 21,413 గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్) ఖాళీలను ఈ నోటిఫికేషన్ కింద భర్తీ చేయనున్నారు. ఈ పోస్టుల భర్తీకి ఎలాంటి రాత పరీక్ష లేకుండానే.. పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా ఈ నియామకాలు చేపడతారు. ఈపోస్టులకు ఎంపికైనవారు బ్రాంచ్‌పోస్టు మాస్టర్ (బీపీఎం), అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టు మాస్టర్ (ఏబీపీఎం), డాక్ సేవక్ హోదాలతో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తం ఖాళీల్లో ఆంధ్రప్రదేశ్‌లో 1215, తెలంగాణలో 519 చొప్పున ఖాళీలు ఉన్నాయి. ఈ పోస్టులకు ఎంపికైనవారు రోజుకు నాలుగు గంటలు పనిచేస్తే సరిపోతుంది. వీటితోపాటు ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకుకు సంబంధించిన సేవలకు గానూ ప్రత్యేకంగా ఇన్సెంటివ్ రూపంలో బీపీఎం/ ఏబీపీఎం/ డాక్ సేవక్‌లకు ప్రోత్సాహం అందిస్తారు.

**రాష్ట్రాల వారీగా ఖాళీల వివరాలు..**




ఆంధ్రప్రదేశ్ పోస్టుల సంఖ్య: 1,215
అస్సాం పోస్టుల సంఖ్య: 555
బీహార్ పోస్టుల సంఖ్య: 783
ఛత్తీస్‌గఢ్ పోస్టుల సంఖ్య: 638
ఢిల్లీ పోస్టుల సంఖ్య: 30
గుజరాత్ పోస్టుల సంఖ్య: 1,203
హరియాణా పోస్టుల సంఖ్య: 82
హిమాచల్‌ప్రదేశ్ పోస్టుల సంఖ్య: 331
జమ్మూ అండ్ కశ్మీర్ పోస్టుల సంఖ్య: 255
జార?ండ్ పోస్టుల సంఖ్య: 822
కర్ణాటక పోస్టుల సంఖ్య: 1,135
కేరళ పోస్టుల సంఖ్య: 1,385
మధ్యప్రదేశ్ పోస్టుల సంఖ్య: 1,314
మహారాష్ట్ర పోస్టుల సంఖ్య: 1,498
నార్త్ ఈస్ట్రన్ పోస్టుల సంఖ్య: 1,260
ఒడిశా పోస్టుల సంఖ్య: 1,101
పంజాబ్ పోస్టుల సంఖ్య: 400
రాజస్థాన్ పోస్టుల సంఖ్య: 2718
తమిళనాడు పోస్టుల సంఖ్య: 2,292
తెలంగాణ పోస్టుల సంఖ్య: 519
ఉత్తర్ ప్రదేశ్ పోస్టుల సంఖ్య: 3,004
ఉత్తరాఖండ్ పోస్టుల సంఖ్య: 568
పశ్చిమ్ బెంగాల్ పోస్టుల సంఖ్య: 923

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎవరైనా పదో తరగతిలో ఉత్తీర్ణత సాధిస్తే సరిపోతుంది. అయితే మ్యాథ్స్, ఇంగ్లిష్, స్థానిక భాష తప్పనిసరిగా సబ్జెక్టులుగా చదివి ఉండాలి. వీరికి కంప్యూటర్ పరిజ్ఞానం కూడా ఉండాలి. సైకిల్ తొక్కటం కూడా వచ్చి ఉండాలి. అభ్యర్థుల 18 నుంచి 40 ఏళ్ల మధ్యలో ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల వరకు సడలింపు ఉంటుంది. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్‌లో మార్చి 3, 2025వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద జనరల్ అభ్యర్థులు రూ.100 చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ట్రాన్స్‌ఉమెన్‌లకు మాత్రం ఎలాంటి ఫీజు చెల్లింపులు ఉండవు. ఎలాంటి రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఉండదు. కేవలం పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా మాత్రమే నియామకాలు చేపడతారు. ఎంపికైన వారికి నెలకు బీపీఎం పోస్టులకైతే రూ.12000 నుంచి రూ.29,380, ఏబీపీఎం/ డాక్ సేవక్ పోస్టులకు రూ.10000 నుంచి రూ.24,470 వరకు జీతంగా చెల్లిస్తారు. ఎంపికైన వారిని ఖాళీగా ఉన్న బ్రాంచీలు, హోదా ఆధారంగా ఉద్యోగానికి ఎంపిక చేస్తారు.

**ముఖ్యమైన తేదీలు ఇవే..**


ఆన్‌లైన్ దరఖాస్తులకు ప్రారంభ తేదీ: ఫిబ్రవరి 10, 2025.
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మార్చి 03, 2025.
దరఖాస్తు సవరణలకు అవకాశం: మార్చి 6, 2025 నుంచి మార్చి 8, 2025 వరకు..

## తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై ఫోకస్..

**నేడు కీలక సమావేశం**

**త్వరలో జరిగే స్థానిక సంస్థల్లో ఏకగ్రీవాలు ఉంటాయా లేదా అనే దానిపై ఇవాళ కాస్త క్లారిటీ రానుంది. ఒకే ఒక్క నామినేషన్ దాఖలైన పరిస్థితుల్లో అక్కడ నోటా కూడా ఉంటుంది. అభ్యర్థికి ఓటు వేయడం ఇష్టం లేకపోతే.. ఓటర్లు నోటా బటన్ నొక్కొచ్చు. అంతే తప్ప ఏకగ్రీవాలు ఉండవనే దానిపై చర్చించబోతున్నారు..**

అటు సర్కార్ ఇటు స్టేట్ ఎలక్షన్ కమిషన్ తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై ఫోకస్ పెంచాయి. నేడు రాజకీయ పార్టీలతో తెలంగాణ ఎన్నికల సంఘం సమావేశం కానుంది.




ఏకగ్రీవ ప్రక్రియ లేకుండా ఎన్నికల నిర్వహణ పై ఆయా పార్టీలతో SEC సమావేశంలో చర్చించనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటా అంశంతో పాటు ఎన్నికల నిర్వహణపై ఆయా పార్టీల అభిప్రాయం తీసుకోనుంది. అటు పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓటర్ల తుదిజాబితా ఖరారుపై చర్చించనుంది. త్వరలో జరిగే స్థానిక సంస్థల్లో ఏకగ్రీవాలు ఉంటాయా లేదా అనే దానిపై ఇవాళ కాస్త క్లారిటీ రానుంది. ఒకే ఒక్క నామినేషన్ దాఖలైన పరిస్థితుల్లో అక్కడ నోటా కూడా ఉంటుంది. అభ్యర్థికి ఓటు వేయడం ఇష్టం లేకపోతే.. ఓటర్లు నోటా బటన్ నొక్కొచ్చు. అంతే తప్ప ఏకగ్రీవాలు ఉండవనే దానిపై చర్చించబోతున్నారు. దీనిపై ఇవాళ నిర్ణయం తీసుకుంటారా.. ఏం జరుగుతుంది అనేది ఆసక్తికరంగా మారింది. స్థానిక సంస్థల్లో సాధారణంగా ఏకగ్రీవాల హడావుడి కనిపిస్తుంటుంది. వార్డుమెంబర్లు, సర్పంచ్ పదవులు- ఇలా చాలా చోట్ల ఏకగ్రీవాలు అవుతుంటాయి. ఇవన్నీ వేలంపాట తరహాలోనే ఉంటున్నాయనే ఫిర్యాదుల నేపథ్యంలోనే.. ఇప్పుడీ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. మరోవైపు నేడు కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఈసీ సమావేశం కానుంది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై MCHRDలో కలెక్టర్లకు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించనుంది. నాలుగు రోజుల్లో రిజర్వేషన్లు ఫైనల్ చేసే యోచనలో ఉంది సర్కార్. ఇందుకు పంచాయతీరాజ్ అధికారు కసరత్తు చేస్తున్నాయి. న్యాయ వివాదాలు తలెత్తకుండా జాగ్రత్తులు తీసుకుంటున్నారు.

## భక్తుల మనోభావాలు కాపాడాలన్నదే నా ఆవేదన..!!

**(మొదటిపేజి తరువాయి)** తిరుమల లడ్డూ కల్తీ ఘటన దురదృష్టకరమన్నారు. భక్తుల మనోభావాలు గాయపడకూడదు అన్నదే తన ఆవేదన అని.. మళ్లీ



భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకూడదు అన్నదే తన బలమైన ఆకాంక్ష అంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. దక్షిణ భారతదేశ ఆలయాల యాత్రకు శ్రీకారం చుట్టిన పవన్ కళ్యాణ్ బుధవారం కేరళలోని చొట్టనిక్కరలో ఉన్న శ్రీ ఆగస్త్య మహర్షి ఆలయం, అగస్త్య ఆశ్రమం సందర్శన అనంతరం మీడియాతో మాట్లాడారు. "తిరుమల బాలాజీకి దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఉన్నారు. తిరుమలకు వచ్చే భక్తులు ఎంతో నమ్మకంగా, ఆధ్యాత్మిక చింతనతో వస్తుంటారు. అలా



వచ్చే వారి మనోభావాలు గాయపడకూడదు అన్నదే నా ఆవేదన. తిరుమల లడ్డులో కల్తీ జరగడం నిజంగా దురదృష్టకరం. ఇలాంటి ఘటనలు మళ్లీ భవిష్యత్తులో జరగకూడదు అన్నదే నా బలమైన ఆకాంక్ష" అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు కల్తీ వ్యవహారంపై ఏర్పాటు అయిన ప్రత్యేక దర్యాప్తు బృందం – ఈ వ్యవహారంలో పాత్ర ఉన్న వాళ్ళని అరెస్టు చేయడం కేసు దర్యాప్తులో భాగం. సంతోషించదగిన విషయం. భవిష్యత్తులో కూడా తిరుమల తిరుపతి దేవస్థానం విషయంలో జాగ్రత్తలు పాటించాలి. శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదాల్లో కానీ, ఇతర వ్యవహారాల్లో తగు జాగ్రత్తలు పాటించాలి.. అని సూచించారు.

**ఇది నా వ్యక్తిగత పర్యటన..** దక్షిణాది రాష్ట్రాల ఆలయాల సందర్శన అనేది పూర్తిగా తన వ్యక్తిగత అంశమని, రాజకీయాలకు సంబంధం లేదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. సుమారు నాలుగున్నర సంవత్సరాల క్రితం చెల్లించుకోవలసిన మొక్కుల నిమిత్తం తన ఆరోగ్యం సైతం అంతగా సహకరించకున్నా రావాల్సి వచ్చిందన్నారు. కేరళతో పాటు తమిళనాడులో ఉన్న ఆలయాలను దర్శించుకుంటున్నానన్నారు. ఎర్ర చందనాన్ని అక్రమ రవాణా చేస్తున్నప్పుడు పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. ఎర్రచందనం అమ్మకం విషయంలో దేశం మొత్తానికి నూతన విధానం తీసుకురావాలని కేంద్రాన్ని కోరామని.. పవన్ కల్యాణ్ చెప్పారు.

### ఏపీడబ్ల్యూజేఫ్ - 2025 నూతన సంవత్సర డైరీ ని ఆవిష్కరించిన

## ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 12 సూర్య న్యూస్:** జిల్లాలో ఉన్న పాత్రికేయుల సంక్షేమానికి జర్నలిస్ట్ సంఘాలు కృషి చేయాలని జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటిలు అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్ ) నూతన సంవత్సర-( 2025 డైరీ ని ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఎమ్మెల్యే బడేటి చంటి లు వారి చేతుల మీదుగా వారి కార్యాలయాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ పాత్రికేయులకు చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని, ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే రీతిలో కమిటీ సభ్యులు చేస్తున్న సేవలు ఆదర్శనీయమని అన్నారు. అలాగే అడిషనల్ ఎస్పీ నక్కా. సూర్యచంద్రరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ లు ఆది ప్రసాద్, ఎండి హబీబ్ భాషా లు సంఘ నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు జబీర్ మాట్లాడుతూ నూతన కమిటీ ఏర్పడిన తర్వాత జిల్లాలో ఉన్న పాత్రికేయుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి తోటి జర్నలిస్టు మిత్రులకు ఆపదలో యూనియన్ అండగా ఉంటుందని భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని ఇప్పటివరకు ఆరోగ్యపరంగా ఇబ్బందుల్లో ఉన్న పాత్రికేయులైన సాధనాల. మునీశ్వరరావు (నాని) కి, పగడం కళ్యాణ్ సతీమణి ఆసుపత్రిలో ఉండగా తక్షణ సాయం కింద కొంత మొత్తాన్ని అలాగే సజీ మాథ్యూస్ భార్య అనారోగ్యంతో బాధ పడుతున్న సమయంలో కొంత మొత్తాన్ని, ఇటీవల చనిపోయిన పాత్రికేయులు సూర్య, మణికంఠ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కె. బాలశౌరి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌డి. జబీర్, వైవి.హరీష్, జిల్లా కమిటీ నాయకులు కె. సోమశేఖర్, ఎస్ రుషి రావు, టి వెంకట్రావు, డి సత్యనారాయణ, సిహెచ్ శ్రీనివాస్, ఏలూరు కమిటీ అధ్యక్షులు వీరఘట్టం జయరాం, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





### ప్రతికూల వాతావరణాన్ని తట్టుకునేలా

## మత్స్య సంపద ఉత్పత్తికి ప్రోత్సాహకం


### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్రమంత్రి

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 12 సూర్య న్యూస్:** ప్రతికూల వాతావరణాన్ని తట్టుకునేలా మత్స్య సంపద ఉత్పత్తిని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ తెలిపారు. గత ఐదేళ్లలో మత్స్య ఆధారిత వ్యాపారంపై వేడిగా లుల ప్రభావం వల్ల మత్స్యసంపదకు నష్టం వాటిల్లితే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంట్ లో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వకంగా మంగళవారం సమాధానం ఇచ్చారు. భారత ప్రభుత్వం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఆధ్వర్యంలోని మత్స్య పరిశోధనా సంస్థలు బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో సముద్రపు వేడిగాలుల లక్షణాలను అధ్యయనం చేస్తాయని, సముద్రపు ఉష్ణ తరంగాల కారణంగా సముద్ర పర్యావరణ వ్యవస్థ, మత్స్య ఆధారిత వ్యాపారంలో జరుగుతున్న సంక్లిష్ట పరిస్థితులపై మరింత అధ్యయనం చేయాల్సి ఉందని కేంద్ర మంత్రి బదులిచ్చారు. గత ఐదేళ్లలో ఏలూరు జిల్లాతో సహా ఆంధ్రప్రదేశ్‌లో వేడిగాలుల కారణంగా మత్స్య రంగంలో ఎటువంటి నష్టం జరగలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్య శాఖ నివేదించిందని కేంద్ర మంత్రితెలిపారు. ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్, మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్స్ ప్రతిరోజూ హిందూమహాసముద్రంపై సముద్రపు వేడి తరంగాల తీవ్రత, ప్రమాదాలపై సలహాలను జారీ చేస్తోందని, చేపల పెంపకం, ఆక్వాకల్చర్‌పై వేడి తరంగాల ప్రభావాన్ని తగ్గించడానికి, మత్స్య శాఖ, ఏపీ ప్రభుత్వం మత్స్య సంపద నష్టాలను అధిగమించడం కోసం అవగాహన కల్పిస్తుందని కేంద్రమంత్రి వెల్లడించారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద కేంద్ర ప్రభుత్వం మత్స్య శాఖ, తీరప్రాంతానికి దగ్గరగా ఉన్న 100 తీరప్రాంత మత్స్యకారుల గ్రామాలను శీతోష్ణస్థితిని తట్టుకోగల తీరప్రాంత మత్స్యకారుల గ్రామాలుగా గుర్తించిందని, సముద్రపు పాచి పెంపకం, కృత్రిమ దిబ్బలు, ఆకుపచ్చ ఇంధనం మొదలైన కార్యక్రమాల ద్వారా వాతావరణాన్ని తట్టుకోగల మత్స్య సంపదను ప్రోత్సహిస్తుందని, మత్స్యకారులు, చేపలు పట్టే నౌకలకు భద్రతా చర్యలు, భీమా, జీవనోపాధి, పోషకాహార మద్దతు, కిసాన్ క్రెడిట్ కార్డులు, శిక్షణ కూడా ఇస్తుందని కేంద్ర మంత్రి తెలిపారు. తీరప్రాంత మత్స్యకారుల గ్రామాలలో చేపలను ఆరబెట్టే యార్డులు, చేపల ప్రాసెసింగ్ కేంద్రాలు, చేపల మార్కెట్లు, ఫిషింగ్ జెట్టీలు, ఐస్ ప్లాంట్లు, కోల్డ్ స్టోరేజీ, ఎమర్జెన్సీ రెస్క్యూ సౌకర్యాల వంటి సాధారణ సౌకర్యాలతో సహా అవసరాల ఆధారిత సౌకర్యాలు. ఫిషరీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లు కొనసాగుతున్న పరిశోధనలు, సాంకేతికత అభివృద్ధి, సముద్ర మరియు అంతర్గత ఆక్వాకల్చర్‌లో భారత ప్రభుత్వం నిధులు సమకూర్చడం ద్వారా ఆక్వాకల్చర్‌ను మెరుగుపరచడానికి సహకరిస్తున్నాయని కేంద్ర మంత్రి బదులిచ్చారు.




## తేరు బజారులో పారిశుద్ధ్య పనులు ప్రారంభం

**హొళగుంద ఫిబ్రవరి 12 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక శ్రీ సిద్ధేశ్వర రథోత్సవం అనంతరం తేరు బజారులో చిందరవందరగా పడిన చెత్తా చెదారాన్ని బుధవారం సర్పంచ్ చలవాది రంగమ్మ అధ్యక్షతన పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులను చేపట్టినట్లు మేజర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో శ్రీ సిద్ధేశ్వర రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు. అలాగే రథోత్సవం అనంతరం తేరుబజారులో ఏర్పాటుచేసిన వివిధ రకాల ఆట వస్తువుల అంగళ్లు మరియు మహిళల అలంకరణ సామాగ్రి అంగళ్లు గత ఐదు రోజులుగా రథోత్సవం కోసం వివిధ రకాల అంగళ్ళ స్టాళ్లను తేరు బజారులో ఏర్పాటు చేయటం పరిపాటనీ, అయితే రథోత్సవం అనంతరం తేరుబజారు వీధి అంతా చెత్త చెదారము ప్లాస్టిక్ పేపర్లో ప్లాస్టిక్ డబ్బాలతో నిండిపోయిందని, గ్రామ స్వచ్ఛతను దృష్టిలో ఉంచుకొని వాటినన్నింటిని తొలగిస్తూ తమ పంచాయతీ సిబ్బంది చేత వాటిని శుభ్రపరిచేందుకై పారిశుద్ధ్య పనులను ప్రారంభించామన్నారు. అలాగే రథోత్సవ వేడుకలలో పంచాయితీపరంగా పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివని వారిని సర్పంచు చలువాది రంగమ్మ మరియు ఆమె తనయుడు చలువాది పంపాపతి సెక్రటరీలు కొనియాడారు. అంతేకాకుండా బుధవారం చేపట్టిన పారిశుద్ధ్య పనుల వల్ల శ్రీ సిద్దేశ్వర ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా పంపన్న గౌడ్ శివన్న గౌడ్, రాజా సిద్ధార్థ గౌడ్, రాజా హరీష్ గౌడ్ లు రథోత్సవ వేడుకలలో పంచాయతీ సిబ్బంది చేసిన సేవలను కొనియాడుతో వారికి అభినందనలు తెలిపారు.



# కనిపించని ఉద్యోగులు..?

### నాయకులవలే దర్పం..ఆస్పత్రుల్లో నాయకుల ఇష్టారాజ్యం..!...చూడనట్లు వదిలేస్తున్న అధికారులు..?

**పినపాక ఫిబ్రవరి 12 సూర్య న్యూస్:** వీళ్ళు ఎవరికీ కనిపించరు..కానీ రాజకీయ పార్టీ నాయకుల వలే దర్పం వెలగబెట్టుతారు. చదివిన చదువులకు ఉద్యోగాలు దొరక్క కష్టాలు పడుతున్న నిరుద్యోగులు ఎందరో...అయితే ఉద్యోగాలుండి డ్యూటీలకు రాకుండా కాలర్ ఎగరేసుకుంటూ తిరుగుతున్న వారెందరో...అయితే నెల మాత్రం క్రమం తప్పకుండా జీతాలు తీకుంటారు. ఇదేమని ఎవరైనా అడిగితే తాము ఉద్యోగ సంఘాల నాయకులమని ధీమావ్యక్తం చేస్తారు. తమపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఉండేందుకు అధికారులను మచ్చిక చేసుకుంటారు. ఎపుడోసారి ఇలా కనిపించి అలా వెళ్ళిపోతారు. ఇంతకీ వారంతా చిన్న ఉద్యోగులేం కాదు కొందరు సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు. వీళ్లను మందలిస్తే ధర్నాలు, ఆందోళనలు వంటి కార్యక్రమాలతో పరిపాలనను స్తంభింప జేస్తారని కొందరు అధికారులు భయపడి ఏమనకుండా వదిలేస్తారనే ఆరోపణలున్నాయి. ఈ సాకుతో కొందరు నాయకులకు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతూ వస్తోందనే విమర్శలు కూడా వెల్లు వెత్తుతున్నాయి. కొందరు ఉద్యోగులు విధులకు హాజరు కాకుండా నెలల తరబడి కాలం వెల్లదీస్తున్నట్లు ప్రచారంలో ఉంది. ఇటువంటి ఉద్యోగులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పదుల సంఖ్యలో ఉన్నట్లు తెలిసింది.

**ప్రత్యేక కార్యక్రమాలకు హాజరు..!** డ్యూటీలకు రాని కొందరు యూనియన్ నాయకులు ప్రత్యేక కార్యక్రమాలకు పిలవని పేరంటంలా వచ్చి హడావుడి చేస్తారు. ముఖ్యంగా పెద్దసారు పుట్టినరోజని, కొత్త సారు ఎవరైనా బాధ్యతలు స్వీకరించే రోజు వంటి కార్యక్రమాలకు నిలువెత్తు పూల దండలు తెచ్చి అధికారికి వేసి శుభాకాంక్షలు తెలుపుతారు. ఇక్కడ కూడా యూనియన్ నాయకులదే పెత్తనం ఉంటుందని తోటి ఉద్యోగులు కొందరు వాపోయారు.





**ఇలాగ వచ్చి అలాగ వెళ్ళి...!** ఇలాగ వచ్చి అలాగ వెళ్లిపోయే కొందరు నాయకుల తీరు పలు విమర్శలకు దారి తీస్తోంది. తాము పనిచేసే ఆస్పత్రిలోని పరిపాలన విభాగానికి వచ్చి ముందుగా తమ అనుచరులను కలుసుకొని ఆఫీసులో జరిగే విషయాలను తెలుసుకుంటారు. కొద్దిసేపు ఆఫీసులో గడిపాక కింది స్థాయి అధికారుల గురించి ఆరా తీస్తారు. అందరినీ కలిసే ప్రయత్నం చేస్తారు. బాగా తెలిసిన వారిని నవ్వుతూ పలకరిస్తారు.

**పైరవీలు:-!** బదిలీలు, పదోన్నతులు వంటి నోటిఫికేషన్లు విడుదలైతే చాలు కొందరు నాయకులు పైరవీల్లో మునిగిపోతారు. తాము కోరుకున్న ప్రాంతాలకు బదిలీ కావాలని కోరుతూ కొందరు ఉద్యోగులు నాయకుల వెంటపడతారు. ఈ నేపథ్యంలో తమ యూనియన్ లో పనిచేస్తున్న ఉద్యోగులు బదిలీ కాకుండా యదాస్థానంలో ఉండేందుకు అధికారులతో చర్చలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో లక్షల్లో చేతులు మారుతుంటాయనే ఆరోపణలు ఉన్నాయి. ఇందులో పెద్దాస్పత్రులే గాకుండా ఏఏరియా వైద్య విధాన పరిషత్ వంటి ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రలే గాకుండా తదితర ఆరోగ్య కేంద్రాల నుంచి ఉద్యోగులు ఉంటారు. మొత్తంగా ఈ ప్రక్రియ కొందరు యూనియన్ నాయకులకు కలిసొస్తుందనే ప్రచారం సాగుతోంది.

### బెస్ట్ రన్నర్స్ యూఎస్‌ఏ వారి ఆర్థిక సహాయంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో

## విద్యార్థులకు భోజన వసతి రేకుల షెడ్డు నిర్మాణం

**నాయుడుపేట ఫిబ్రవరి 12సూర్య న్యూస్ :** పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్నం భోజనాలకు షెడ్డు లేక ఇబ్బంది గమనించి దాని పరిష్కరించే దిశగా నాయుడుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బెస్ట్ రన్నర్స్ యూఎస్ఏ వారి ఆర్థిక సహాయంతో రెండు లక్షల రూపాయలతో రేకుల షెడ్డు నిర్మాణమునకు వెచ్చించడం జరిగింది. దీనికి సంబంధించి ఈరోజు భూమి పూజ కార్యక్రమం చేయడమైనది. రోటరీ ప్రెసిడెంట్ పెసల జయరాజ్ గోపాల్ చేతుల మీదగా ప్రధానోపాధ్యాయులు సురేష్ కు చెక్కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులు అగచాట్లు చూడలేక మేము అడిగిన వెంటనే రేకుల షెడ్డు నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన బెస్ట్ రన్నర్స్ యూఎస్ఏ వారికి అదేవిధంగా నాయుడుపేట రోటరీ క్లబ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జై రాజు గోపాల్ మాట్లాడుతూ మా రోటరీ క్లబ్ తరఫున మేము అనేక సేవా కార్యక్రమాలు నాయుడుపేట,చుట్టుపక్క ప్రాంతాలలో నిర్వహిస్తున్నామని అందులో ముఖ్యంగా విద్యకి, వైద్యానికి, ఒంటరి మహిళ అభివృద్ధికి, మా ప్రధాన లక్ష్యమని అందులో ఈ స్కూలు నందు రేకుల షెడ్డు నిర్మాణానికి బెస్ట్ రన్నర్స్ యూఎస్ఏ వారి ఆర్థిక సహాయంతో నిర్మించడం మాకు ఎంతో ఆనందదాయకంగా ఉందని విద్యార్థులు అందరూ భవిష్యత్తులో అనేక విజయాలు సాధించి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకొస్తూ ఇతరులకు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ పెసల జయరాజ్ గోపాల్ సెక్రెటరీ రామమోహన్, కృష్ణా రావు, చంద్రశేఖర్, నాగురయ్య, సుబ్రమణ్యం, ఉదయ్ శంకర్, హరిబాబు,ప్రధానోపాధ్యాయులు సురేష్,ఉపాధ్యాయులు సంజయ్ కుమార్, చెంచయ్య, రామ్మూర్తి పాల్గొన్నారు






### శ్రీశైలం మల్లన్న ను దర్శించుకున్న....

## టిటిడి మాజీ పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి

**మంత్రాలయం ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన శ్రీశైలం మల్లికార్జున స్వామిని టిటిడి మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి బుధవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించారు ముందుగా మాఘ పౌర్ణమి సందర్భంగా మల్లికార్జున స్వామి జలాభిషేకం నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భ్రమరాంబ దేవికి కుంకుమ అర్చన నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు . ఆయన వెంట జిల్లా వైసిపి అధికారు ప్రతినిధి పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### బెల్లం నరేష్‌కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి...

## ఎటువంటి సంబంధం లేదు : దిపికా

**హిందూపురం ఫిబ్రవరి12సూర్య న్యూస్** స్థానిక టూ-టౌన్ పోలీస్ స్టేషన్ లో హిందూపురం పట్టణం శ్రీకంఠపురానికి చెందిన బెల్లం నరేష్ కు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కి ఎటువంటీ సంబంధం లేదు అని పురం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ఇంచార్జి దీపికా ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ తన వ్యక్తిగత కారణాలు, వేరే ఇతరత్రా సమస్యల దృష్ట్యా ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు, దేవుడి దయ వల్ల అతడు ప్రాణాలతో బయట పడ్డాడు. పత్రిక ముకంగా తెలియజేయడం ఏమనగా బెల్లం నరేష్ ఎన్నికల ముందు మా పార్టీకి చెందిన వ్యక్తే,మేము ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇక్కడికి వచ్చిన తర్వాత మా సారథ్యంలో బెల్లం నరేష్ కు హిందూపురం టౌన్ %దీ%-బ్లాక్ కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించాము. కేవలం మూడు నెలలు పార్టీకి పని చేశారు, ఆయన వ్యక్తిగత కారణాలతో పార్టీకి దూరంగా ఉంటూ, 2024 ఎన్నికల్లో స్వాతంత్ర అభ్యర్థి కోసం పని చేసారు. అతనికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదు.కొన్ని మీడియా ఛానెల్ లు బెల్లం నరేష్ వైసిపి నాయకుడు ఆత్మహత్యాయత్నం అని ప్రచురించారని, టీవీలలో చూపించారని దాన్ని ఖండిస్తూ వివరణ ఇవ్వడం కోసం ప్రెస్ నోట్ విడుదల చేస్తున్నామని పురం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దీపిక తెలిపారు.




### ఘనంగా ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్

## ఆవిర్భావ వేడుకలు


**ఏలూరు /జంగారెడ్డిగూడెం బ్యూరో ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** ఉప్పలపాడు విద్యుత్ ఉప కేంద్రం వద్ద జంగారెడ్డిగూడెం నలుమూలల నుంచి వచ్చిన 1104 సంఘ సభ్యుల సమక్షంలో డివిజన్ అధ్యక్షుడు వి ఈ సుబ్రహ్మణ్యం పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో 1104 యూనియన్ సభ్యులు ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా లేకుండా కార్మికుల చేత విద్యుత్ రంగం లో అతి పెద్ద సంఘటిత శక్తిగా 75 సంవత్సరాలుగా నడుపబడటం సంఘ సభ్యులు గర్వించదగ్గ విషయం అని డివిజన్ కార్యదర్శి సి హెచ్ రాజు తెలిపారు. కార్మిక ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తున్న ఒకే ఒక్క సంఘం 1104 అని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఐకమత్యం గా కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ శాఖ సహాయ కార్యదర్శి డి.నాగరాజు , డివిజన్ సహాయక అధ్యక్షుడు ఏ మురళి , వై విజయ్ భాస్కర్ పెద్ద సంఖ్యలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.




# ర్యాలీకి భారీగా తరలిరండి

### మాజీ ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డి ఘన స్వాగతం పలుకుతాము రండి పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి

**పామిడి ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు వెంకటరామిరెడ్డి రేపు గుత్తి దగ్గర ఉన్నటువంటి బాట సుంకలమ్మ దగ్గర చేరుకొని సుంకలమ్మ ఆశీస్సులు తీసుకొని మనకోసం మన అందరి కోసం మన ముందుకు వస్తున్న నాయకుడు రాక కోసం మనమందరం కలిసికట్టుగా రావాలని బుధవారం పామిడి పట్టణ కన్వీనర్ నాగుర్ ఈశ్వర్ రెడ్డి వైయస్సార్ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరూ ర్యాలీలో పాల్గొనాలని కోరుతూ ఇంటింటికీ వెళ్లి మనం గతంలో చేసిన పొరపాట్లు చేయకుండా కలిసికట్టుగా పనిచేసి పార్టీ కోసం నాకు కన్వీనర్ పదవి వచ్చినందుకుగాను నా ఊపిరి ఉన్నన్నాళ్లు కార్యకర్తల కోసం పార్టీ కోసం పనిచేయడమే గాక ఎక్కడైనా చిన్న చిన్న పొరపాట్లు ఉంటే సరిదిద్దుకొని మనమందరం ఒకే కుటుంబ సభ్యులము కనుక రేపు జరగబోయే ర్యాలీలు ప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు ఎందుకంటే నియోజకవర్గంలో మన కార్యకర్తలు వేలాది మంది మన కోసం ఎదురుచూస్తున్నారు ఎందుకంటే మనం చేసిన పొరపాట్ల వల్లే తక్కువ మెజార్టీతో ఓడిపోయాం. ఈ ఓటమి కూడా మనకి కొన్ని గుణపాటాలు నేర్పింది ఇప్పుడు నియోజకవర్గంలో ప్రజలందరికీ తెలిసినది అందుకోసమే మనమందరం ఇప్పటికైనా ఎస్సీ ఎస్టీ, బిసి అందరం పార్టీ కోసం పని చేస్తే చేస్తే ఎన్ని అవమానాలు పడ్డా ఏది ఏమి జరిగినా రాబొయె రోజుల్లో విజయాలన్నీ మనవే నియోజకవర్గంపై మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నైరుతీ తోపాటు అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజల కోసం పనిచేసే నాయకులు ఎంతో మంది ఉన్నారు వారిలో జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ చెన్న కేశవరెడ్డి కార్యకర్తలకు ఏదైనా ఆపద వస్తే నేనున్నానంటూ ముందుకు వెళుతూ నాయకుడు కూడా మన కోసం పనిచేస్తాడు వేలాదిమంది పాల్గొనాలని కొరుతున్నారు ఈ కార్యక్రమంలో కొండాపురం సునీల్ రెడ్డి,ఎర్ర గౌస్, నగేష్ యాదవ్ , చుక్కల సూరి,సాకే ఓబులేష్ ,మాజీ కౌన్సిలర్ సుధాకర్ ,రామచంద్ర, తుల్లాబాయ్, గొర్లసుంకన్న, బాలకృష్ణ, సీనా,బాబు,ఎర్రగుడి శాశావలి,రాజు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





సూర్య
గురువారం 13 ఫిబ్రవరి, 2025

### కరకుదురులో దుర్గాదేవి గుడి...
## మండపానికి శంకుస్థాపన

**పెదపూడి ఫిబ్రవరి 12సూర్య న్యూస్:** నియోజకవర్గం పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో దుర్గాదేవి గుడిలో మొదటి అంతస్తు మండపానికి గ్రామ పెద్దలు చేతుల మీదగా కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన గావించారు. ఈ మండపం నిర్మాణానికి కరకుదురు గ్రామానికి చెందిన మరెడ్డి సత్తిరాజు, అన్నవరం దంపతుల కుమారుడు కోడలు మరెడ్డి వీర్రాజు తేజస్విని దంపతులు 7 లక్షల 30 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సింగినీడి దత్తుడు, వుండ్రు సత్యనారాయణ, పాఠం శెట్టి కాశీరాణి మాట్లాడుతూ కరకుదురు గ్రామంలో దుర్గాదేవి వెలసినప్పుడు నుంచి గ్రామం అభివృద్ధి చెందుతూ ఉందని, దుర్గాదేవి గుడి మొదటి అంతస్తు మండపముగా నిర్మించడానికి కమిటీ నిర్ణయం తీసుకోవడంతో మర్రెడ్డి వీర్రాజు తేజస్విని దంపతులు దుర్గాదేవి గుడి మండపం మొదటి అంతస్తు నిర్మాణానికి 7 లక్షల 30 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు, ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే సహృదయులు కన్నతల్లి కన్న ఊరుకి ఎంత చేసిన రుణం తీర్చుకో లేమనే ఉద్దేశంతో గ్రామానికి చెందిన మరెడ్డి వీర్రాజు వారి కుటుంబ సభ్యులు కలిసి వారితండ్రి మరెడ్డి సత్తిరాజు జ్ఞాపకార్థం దుర్గాదేవి కి కళ్యాణ మండపం నిర్మించడం జరుగుతుందన్నారు, గ్రామస్తులంతా ఆయనకు ధన్యవాదములు తెలియజేస్తున్నామని, యువత అంతా కూడా ఊరును మర్చిపోకుండా మరెడ్డి వీర్రాజు బాటలో నడవాలని యువత కూడా కరకుదురు గ్రామానికి మంచి చేయాలని కోరుకుంటున్నామని అన్నారు, ఆ దుర్గాదేవి ఆశీస్సులు మరెడ్డి కుటుంబ సభ్యులకు అందరికీ ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తోటకూర శ్రీను, మాజీ సర్పంచ్ సింగినీడి దత్తుడు, వుండ్రు సత్యనారాయణ, పాఠం శెట్టి కాశీరాణి, పాఠం శెట్టి శ్రీనివాసు,ఎండ్రు వీర్రాజు చౌదరి, సాన రాంబాబు, కరెడ్ల వెంకన్న బాబు, పాఠం శెట్టి త్రిమూర్తులు, పాఠం శెట్టి వెంకటేష్, వుండ్రు విష్ణుమూర్తి, సాన వీర వెంకట సత్యనారాయణ, తోటకూర వెంకన్న, సానా సతీష్,మరెడ్డి వీర్రాజు వారి మిత్రబృందం మరియు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



### మాఘ పౌర్ణమి సందర్భంగా...
## సత్యనారాయణ స్వామి వ్రతం





**యాడికి ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** మండలంలోని ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి పౌర్ణమి లాగానే మాఘ పౌర్ణమి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ రమ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు దాదా పుగా 21 దంపతుల చేతుల మీదగా వ్రతము ఘనంగా నిర్వహించారు వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం యాడికి ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం




**కొవ్వూరు ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో బుధవారం కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మద్దతుగా కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలోని ప్రాధమిక పాఠశాల, సచివాలయం, మరియు కోపరేటివ్ సొసైటీ ఉద్యోగులను కలిసి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా కూటమి అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసినదిగా కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కోరారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రైతులను వెంటాడుతున్న
## చిరుత పులి భయం..!

**రైతుల ప్రాణాల తో చలగాటాలు ఆడుతున్న ఫారెస్ట్ అధికారులు..?**

**నిర్లక్ష్యం వహిస్తే భారీ మూల్యం తప్పదు..!**

**లింగాల ఫిబ్రవరి 12 సూర్య న్యూస్:** మండల పరిధిలోని ఇప్పట్ల గ్రామంలో బుధవారం మధ్యాహ్నం సమయంలో సుదర్శన్ రెడ్డి అనే రైతు తన వ్యవసాయ పని నిమిత్తం తోట దగ్గరికి వెళ్ళగా, పని ముగించుకొని తిరుగు ప్రయాణం ఇంటికి వచ్చే క్రమంలో, ఇప్పట్ల గ్రామ సమీపంలో చిరుత పులి రైతు సుదర్శన్ రెడ్డిని వెంబడించిందని, సుదర్శన్ రెడ్డి తెలిపారు నిన్న ఇప్పట్ల గ్రామంలో మొన్న కామసముద్రానికి చెందిన రైతు జితేందర్ రెడ్డిని వెంబడించిందని రైతులు తెలుపుతున్న కూడా, అటవీశాఖ అధికారులకు ఏమి పట్టనట్లు ఏం సంబంధం లేనట్లు వ్యవహరించడం, చాలా బాధాకరం, పులివెందుల లింగాల మండల ప్రాంతాల ప్రజలు మరియు రైతులు తమ సొంత పనులకు పొలాల దగ్గరికి వెళ్లాలంటే, బిక్కుబిక్కుమని వెళ్లాల్సివస్తుంది, రైతుల ప్రాణాలు అంటే అంత లెక్కలేకుండా పోయాయని ప్రజలు రైతులు వాపోతున్నారు, సాక్షాత్తు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు కడప ఎంపీ అవినాష్ రెడ్డి సొంత నియోజకవర్గాలు అయినప్పటికీ కూడా, అటవీ శాఖ అధికారులకు, నిర్లక్ష్యగా ఉంటున్నారని అని రైతులు అంటున్నారు. వెంటనే ఈ సమస్య పై స్పందించి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ప్రజల రైతులు కోరుకుంటున్నారు.




### ఏఈ మల్లయ్య పైన తగిన చర్యలు తీసుకోవాలని....
# జిల్లా జాయింట్ కలెక్టర్ కి ఫిర్యాదు

**ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండుపోగుల నేపాల్**

**మంత్రాలయం ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** మండల పరిధిలో ని చిలకలడోణ బూదూరు గ్రామంలో ఏఈ మల్లయ్య మరియు కాంట్రాక్టర్ రఘు పై చర్యలు తీసుకోవలని జాయింట్ కలెక్టర్ కి వివరించడం జరిగింది. సీ సీ రోడ్లు పూర్తి చేయ కుండగా సగం వేసి సగం మధ్యలో వదిలేయడం జరిగింది ఎందువలన అని ప్రశ్నిస్తే నీవు ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకో మేము రోడ్డు వేసేది ఇంతే అంటూ సమాధానం దాటి వేస్తున్నాడు. అందువలన సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. చిలకబడోణ గ్రామంలో సీసీ రోడ్డు వేసినటువంటి కాంట్రాక్ట్ యాజమాన్యం బిల్లును తక్షణమే నిలిపి నివేయాలని అలాగే వారి లైసెన్స్ రద్దు పరచి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవలని విన్నవించుకోవడం జరిగింది. అలాగే చిలకలడోన గ్రామంలో ఉండే మూడు సీసీ రోడ్లు పెండింగ్లో ఉన్నాయి. వాటిని కూడా పూర్తి చేయాలని వివరించడం జరిగింది. చిలకలడోణ గ్రామంలో సీసీ రోడ్లు లేనందువలన నానా అవస్థలు పడుతున్నారు మరియు వర్ష కాలంలో నీరు చేరి మురికి గుంతలుగా మారి అక్కడ వుండే ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు. చిలకలడోన గ్రామంలో సీసీ రోడ్డు నాణ్యత అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ గారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు యాకోబు తదితరులు పాల్గొన్నారు.





## మండల సర్వేయర్లతో రీ సర్వే పై సమీక్ష




**కొవ్వూరు ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** రీ సర్వే నేపథ్యంలో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత పేర్కొన్నారు ఈ సందర్భంగా మంగ ళవారం కొవ్వూరు ఆర్డీవో కార్యా లయంలో తహసిల్దార్లు, మండల సర్వేయర్లతో రీ సర్వే పై సమీక్ష నిర్వహించి ఆర్డీవో మాట్లాడుతూ పారదర్శకంగా నిర్వహించే భూముల రీ సర్వేలో అధికారులకు, తగిన పత్రాలు అందజేయాలని సూచించి క్షేత్రస్థాయిలో నిర్వహించే రీ సర్వే పరిశీలనలో ఇరు పార్టీల నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలి అని అన్నారు.

## మద్యం ధరలు వెంటనే తగ్గించాలి


**కాంగ్రెస్ సమన్వయకర్త కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి**

**పులివెందుల ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** ఇటీవల కూటమి ప్రభుత్వం పెంచిన మద్యం ధరలను వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ పులివెందుల సమన్వయకర్త కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో పెంచిన మద్యం ధరలపై అప్పటి టిడిపి ప్రతిపక్ష నేత చంద్రబాబు విరుచుకుపడ్డారన్నారు. ఇప్పుడు ఆయన కూడా జగన్ పాలన తరహాలోనే వెళు ్తండడం శోచనీయమన్నారు తాము అధికారంలోకి వస్తే మద్యం ధరలు పెంచమని నాణ్యమైన మద్యాన్ని అందిస్తామని అనేక సందర్భాల్లో చంద్రబాబు ప్రగల్భాలు పలికారన్నారు తీరా అధికారం చేపట్టిన తర్వాత చూస్తే మద్యం ధరలు ఒక్కో సీసా పై పది రూపాయలు చొప్పున పెంచడం దారుణమన్నారు. ఇప్పటికే కరెంటు చార్జీలు పెంచారని తాజాగా మద్యం ధరలు ముందు మరెన్నో వాటిపై పెంచే ఆలోచనలోకూటమి ఉందన్నారు. గత ప్రభుత్వం తరహాలోనే కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందన్నారు. ఇప్పటికైనా మద్యం ధరలను, విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని లేదంటే ఉద్యమిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరికజేశారు.




## భక్తి శ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం

**వేంపల్లె ఫిబ్రవరి 12 సూర్య న్యూస్:** స్థానిక శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో భక్తి శ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించినట్లు ఇఓ విశ్వనాథరెడ్డి తెలిపారు. మాఘ పౌర్ణమి సందర్భంగా బుధవారం అర్చకుడు అచ్యుత్ నారాయణ నేతృత్వంలో ఈ కార్యక్రమం చేపట్టారు. అలాగే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ఇఓ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ మాఘమంటే యజ్ఞమని, దైవకార్యాలు చేసేందుకు మాఘమాసాన్ని అత్యున్నతమైందిగా పెద్దలు ప్రస్తుతించారన్నారు. ఈ మాసంలో పరమ విశిష్టమైన రోజు మాఘ పౌర్ణమి అన్నారు. ఈ రోజు చేసే నది, సముద్ర స్నానాలు, పూజలు అపారమైన ఫలాలను ఇస్తాయని శాస్త్రలు చెబుతు న్నాయన్నారు. ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### కౌలు రైతులకు బ్యాంకు
## రుణాలు ఇవ్వాలి

**దేవనకొండ ఫిబ్రవరి 12 సూర్య న్యూస్:** కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తూ, బ్యాంకు రుణాలు ఇవ్వాలని, కౌలు రైతులకు సంక్షేమం కోసం సమగ్ర చట్టం తీసుకురావాలని సిపిఐ మండల కార్యదర్శి ఎమ్. నరసా రావు, డిమాండ్ చేశారు. సిపిఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ ఏ.ఎమ్.ప్రసాద్ రాజు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... కౌలు రైతుల రక్షణ, సంక్షేమం కోసం నూతన సమగ్రమైన చట్టాన్ని వెంటనే తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో కౌలు రైతులకు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారని గుర్తు చేశారు. కోస్తా ప్రాంతాల్లో 80 నుండి 90%, రాయలసీమలో 60 శాతం, ఉత్తరాంధ్రలో 70% వ్యవసాయం కౌలు వ్యవసాయమే అనేది స్పష్టమవుతుందన్నారు. కౌలు రైతులకు బ్యాంకుల నుంచి ఎలాంటి రుణాలు కానీ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు కూడా ఇవ్వడం లేదన్నారు. తక్షణమే కౌలు రైతులని ప్రభుత్వం గుర్తించి కౌలు రైతుల సమగ్ర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతు సంఘం నాయకులు బాబు,బాషా, రమేషు, లక్ష్మయ్య, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



### అట్టహాసంగా ప్రారంభించిన
## చెమ్మనూరు గోల్డ్ లోన్ బ్యాంక్

**- జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి సురేంద్ర నాయుడు**

**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 12 సూర్య న్యూస్:** ఆలూరు పట్టణంలో బళ్లారి రోడ్డు రాఘవేంద్ర డిగ్రీ కాలేజ్ పక్కన కాంప్లెక్స్ పైన కొత్తగా చెమ్మనూరు గోల్డ్ లోన్ బ్యాంక్ ను అట్టహాసంగా




కర్నూలు జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి సురేంద్ర నాయుడు ప్రారంభించారు. బ్యాంకు ఓపెనింగ్ కు బ్రాంచ్ మేనేజర్ మల్లికార్జున ఆహ్వానం మేరకు చీఫ్ గెస్ట్ టిడిపి జిల్లా తెలుగు యువత లీడర్ సురేంద్ర నాయుడు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి చెమ్మనూరు బ్యాంకును ప్రారంభించటం జరిగిందన్నారు. అనంతరం సురేంద్ర నాయుడు రిటైర్డ్ వార్డెన్ అనంతసేనం,రిటైర్డ్ టీచర్ రామలింగయ్య,ఆలూరు బ్రాంచ్ మేనేజర్ మల్లికార్జున సిబ్బంది చింతకాయల తాయప్ప, చైతన్య, విశ్వనాథ్, వారితో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,యువత, పట్టణ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

### జేఈఈ లో ఉత్తమ ఫలితాలను సాధించిన..
# న్యూక్లియస్ అకాడమీ విద్యార్థులు

**కళాశాల కరస్పాండెంట్ ఎస్ మురళీధర్ రెడ్డి**

**నంద్యాల ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** జేఈఈ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఎస్ మురళీధర్ రెడ్డి అభినందించారు. వారు మాట్లాడుతూ ఉత్తమ విద్య కోసం ఇక నుండి విద్యార్థుల తల్లిదండ్రులు వ్యయప్రయాసల కోర్చి దూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం లేదని నంద్యాల న్యూక్లియస్ అకాడమీ ద్వారా సీనియర్ ఎన్ ఈ ఈ టి / జే ఈ ఈ ఫ్యాకల్టీ ని ఏర్పాటు చేసి ఉత్తమ శిక్షణను అందజేస్తున్నారు కనుక విద్యార్థు లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కళాశాల డైరెక్టర్ ఎన్. వి వాసుదేవ రెడ్డి మాట్లాడ తూ ప్రతి సంవత్సరం అత్యుత్తమ జాతీయ స్థాయి ర్యాంకులను సాధించడం న్యూక్లియస్ కు సంప్రదాయం గా మారిందని, భవిష్యత్తులో న్యూక్లియస్ మరింత ఎక్కువ మంది ఐఐటి యన్లను నంద్యాల నుండి తయారు చేస్తుందని తెలిపారు. కళాశాల సలహాదారులు ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులు దూరప్రాంతాలలో ఉన్న విద్యాసంస్థలలో అధిక ఫీజులు చెల్లించి చేరుతున్నారని, మన ప్రాంతంలో మిగిలిన కొద్దిమంది విద్యార్థులతోనే ఆశ్చర్య పోయే అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నామని తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె ఈ ఈ అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.








EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# అనీసా తబస్సుమ్ నంద్యాలకు గర్వకారణం

### బాలికలకు ఉన్నత చదువుల్లో ఆదర్శం మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** JEE మెయిన్స్ 2025 జాతీయ స్థాయి పోటీ పరీక్షలో 99.37 పర్సంటైల్ సాధించిన నంద్యాలకు చెందిన ఎస్. అనీసా తబస్సూమ్ కు




హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ అనీసా తబస్సుమ్ క్రమశిక్షణ, పట్టుదల శ్రమ విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని ఈ విజయం మీకు మరిన్ని గొప్ప అవకాశాలను తీసుకువస్తుందని మీ ఎదుగుదల నంద్యాల యువతకు మార్గదర్శకం అవ్వాలని ఆకాంక్షిస్తున్న అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మంత్రి ఫరూక్ తెలిపారు.

# శ్రీ మఠంలో జిల్లా ఎస్పీ

**మంత్రాలయం ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ని దర్శించుకునేందుకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం మంత్రాలయం





విచ్చేశారు . వీరు ముందుగా గ్రామదేవత మంచాలమ్మ శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందా వనంకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అంతకు ముందు వీరికి శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహ మూర్తి స్వామి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈయనతో పాటు ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్ర బాబు, మంత్రాలయం ఎస్ఐ శివాంజల్, ఎస్బీ ఎస్ఐ వేణు గోపాల్ రాజ్, హెడ్ కానిస్టేబుళ్ రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.

### నందిగామలో చేతన పౌండేషన్

# సేవా కార్యక్రమాలు

**నందిగామ ఫిబ్రవరి 12సూర్య న్యూస్ :** పట్టణంలో నెహ్రూ నగర్ కమ్మ కళ్యాణ మండపంలో చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేతి వృత్తిపై ఆధారపడి పని చేసే వారికి



బాసటగా నిలిచారు.చిరు వ్యాపారాలు నిర్వహించుటకు 40 తోపుడు బళ్లు, 10మంది మహిళలకు కుట్టు మిషన్లు 10 పిండి రుబ్బే గ్రైండర్స్ చేతన ఫౌండేషన్ ద్వారా చేత ఫౌండేషన్ అధ్యక్షుడు వెనిగండ్ల రవికుమార్ మంగళవారం నందిగామలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య హాజరయ్యారు. సౌమ్య చేతుల మీద అర్హులైన పేద చిరు వ్యాపారస్తులకు తోపుడు బళ్ళు కుట్టు మిషన్ గ్రైండర్ అందజేశారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ చేతన ఫౌండేషన్ సంస్థ ద్వారా సమాజంలో మరిన్ని సేవలు నిర్వహించటానికి ముందడుగు వేస్తున్నారని తెలిపారు. చేతన ఫౌండేషన్ ద్వారా కొన్ని సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు.

### మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు జేష్ఠది భాస్కర్ ఆధ్వర్యంలో

# నూతన కమిటీ ఎన్నిక

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** మాల మహానాడు జి చెన్నయ్య వర్గం పట్టణంలో ఎన్జీ హెూమ్ లో మంగళవారం మండల జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక కడప జిల్లా



అధ్యక్షులు జేష్ఠ ది, భాస్కర్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు తాలూకా అధ్యక్షులు జె. మధు బాబు పట్టణ అధ్యక్షుడు జె. పవన్ పట్టణ మహిళా అధ్యక్షురాలుగా సింహం శాంతమ్మ పట్టణ గౌరవ అధ్యక్షులుగా దియా సుధాకర్ పట్టణ యూత్ ప్రెసిడెంట్ జె స్వరూప్ పట్టణ గౌరవ ఉపాధ్యక్షులు జె.సన్నా కడప జిల్లా జనరల్ సెక్రెటరీ ఎర్ర మాసు సునీల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ జి చంద్రశేఖర్ ,ను జిల్లా అధ్యక్షుడు భాస్కర్ నూతన కార్యవర్గాన్ని కి కండువా వేసి నియామక పత్రాన్ని అందజేశారు. అందరూ కలిసి పోరాడాలని మాలలకు ఉప కులాలకు జిల్లాలో ఎక్కడ అన్యాయం జరిగినా ముందుండి నా వంతు సహాయ సహకా రాలు అందిస్తానని తెలిపారు.కడప జిల్లాలోని మండల కమిటీలు మరియు గ్రామ కమి టీలు వేసి జాతిని బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్ళుతానని నాకు ఈ అవకాశం ఇచ్చినటువంటి జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య కి జాతీయ మహిళా అధ్యక్షురాలు మం చా నాగ మల్లేశ్వరి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు శ్రీపతి భాస్కర్, కొత్త మాస్ రాబర్ట్ విజయ్, పి ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీఎస్ నర్సాతండా మరియు నాగారంతండా పాఠశాలలో టీషర్ట్స్ల పంపిణీ

### టీషర్ట్స్ ల పంపిణికి సహకారం అందించిన విల్ పవర్ యూత్ అసోసియేషన్ మెంబెర్స్

**మహబూబాబాద్ ఫిబ్రవరి 12 సూర్య న్యూస్:** బయ్యారం మండలం లో నర్సా తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నర్సా తండా మరియు నాగారంతండ ఎంపీపీస్ పాఠశాలలో విల్ పవర్ యూత్ అసోసియేషన్ తరపున పిల్లలకు టీ షర్ట్స్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో విల్ పవర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు భూక్య మాంగునాథ్ రాథోడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, చిన్నతనంలోనే పిల్లలను ప్రోత్సహించడం ద్వారా విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాగలరని, పిల్లలకు ఎలాంటి సమస్యలు వచ్చినా విల్ పవర్ యూత్ అసోసియేషన్ ద్వారా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సెక్రటరీ బాణోత్ శ్రీకాంత్ మాట్లాడుతూపిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. భవిష్యత్ లో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న ముందు ఉండి పరిష్కరిస్తామని అన్నారు. ఇంకా ఇలాంటి కార్యక్రమాలను ముమ్ముందు జరిగిస్తూ పిల్లలలో మరింత ఉత్తేజాన్ని కలిగించే విధంగా తోడ్పతామని ప్రసంగించారు. పంపిణీ కార్యక్రమాన్ని సహకరించిన ప్రధాన ఉపాధ్యాయులు మరియు తోటి






ఉపాధ్యాయులు భావ్ సింగ్ , అరుణ్ కుమార్, భాస్కర్, కిరణ్ సింగ్ ఉపాధ్యాయులకు విల్ పవర్ యూత్ తరపున ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శాంత కుమారి, తండా పెద్దలు భూక్యా లక్ష్మనాయక్, నునావత్ బాలాజీ, గుగులోత్ పంతు, గూగులోత్ శ్రీనివాస్, భూక్యా శంకర్, విల్ పవర్ యూత్ సభ్యులు సాయికుమార్, గణేష్, మధు, సాయి నెహ్రూ, సాయి లిఖిత్, అంజి, అఖిల్, సాగర్, సుమన్, గాంధీ, చరణ్, నాగేష్, కిరణ్ వెంకటేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### నదిచాగి దుర్గా దేవత నూతన

# విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం

**కౌతాళం ఫిబ్రవరి 12సూర్య న్యూస్ :** మండల పరిధిలోని నదిచాగి గ్రామము నందు నూతన దుర్గా దేవి మరియు నరసమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట ప్రారంభోత్సవ కార్యక్రమంలో



పాల్గొనారు.ఆలయం నందు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు అడివప్ప గౌడ్, పట్టాభి, తెలుగు యువత వెంకటపతిరాజు,యువ నాయకులు సురేష్ నాయుడు, రామలింగ, డా"రాజనందన్, ముకాన్న హాల్వి హనుమంతు,నాగేష్, రామన్న గౌడ్ గోపాల్, వెంకటేష్ నాయక్,గ్రామ నాయకులు చంద్రప్పగౌడ్, దేవరాజుగౌడ్, వెంకటేష్, పకిరయ్య, షరీఫ్, భాషా, మహాదేవ, స్వామి, మారుతి, శివ చూడి మొదలగు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారి జల బిందెల మహోత్సవం

**జగ్గయ్యపేట ఫిబ్రవరి12 సూర్య న్యూస్ :** శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి పెద్ద తిరునాళ్ళ మహోత్సవములో భాగంగా బుధవారం జలబిందెల కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది.మున్నేరులో పూజ కార్యక్రమము నిర్వహించి అత్యంత వైభవముగా కొమ్ము



బూరలు, డప్పులు,తీన్మార్ మరియు కోలాటాలతో పెనుగంచిప్రోలు లోని వీధుల గుండా దేవస్థానంకు ఊరేగింపుగా వెళ్లారు.నల్లపునేని నితిన్ చౌదరి, గజ్జి శివకృష్ణ,సూరంపల్లి రామకృష్ణ, వడ్లమూడి ప్రసాద్ ?కర్ల వెంకటేశ్వర్లు జలబిందెల ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్నట్లుగా ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు.

### వైభవంగా శ్రీతిరుపతమ్మ...

# అమ్మవారి కళ్యాణం

**జగ్గయ్యపేట ఫిబ్రవరి12 సూర్య న్యూస్ :** పెనుగంచిప్రోలులో వెలిసిన శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి వార్షిక కళ్యాణ మహోత్సవ వేడుకలు మంగళవారం రాత్రి అంగరంగ



వైభవంగా జరిగాయి.అమ్మవారి కళ్యాణ మహోత్సవ0 వేడుక వేదిక మీద కాకాని ,కొల్లా వంశీయులు ఆశీనులయారు.అమ్మ వారి కళ్యాణ మహోత్సవానికి శాసన సభ్యులు శ్రీరాం రాజ గోపాల్ (తాతయ్య) దంపతులు హాజరై పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఆలయ పాలక మండలి చైర్మన్ జంగాల శ్రీనివాసరావు (వాసు) కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు,గ్రామ పెద్దలు, దాతలు,తెలుగు రాష్ట్రాల భక్తులు, ప్రజలు వేలాది మంది అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కనులు పండుగగా వీక్షించి తన్మయత్వం చెందారు.

### వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపనకు స్థల పరిశీలన

# గుంటకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 12 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక ఆదోనికి వెళ్లే రహదారికి ఎడమవైపు ఉన్న కొండ వద్ద వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆ స్థలాన్ని పరిశీలించారు.



ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ తన స్వగృహానికి ఎదురుగా ఉన్న కొండమీద మహర్షి శ్రీ వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు పూనుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం ఆయన మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ తన అనుచరులతో కలిసి కొండమీద ఎక్కి స్థలాన్ని పరిశీలించినట్లు పేర్కొన్నారు. త్వరలోనే స్థలం ఆమోదించబడితే వెంటనే మహర్షి వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు మంజునాథ్, కోట గోవిందు, వీరాంజి, ఆలూరు-గుంతకల్ నియోజకవర్గం కూటమి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### చిన్న పిల్లలు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులపై

# చర్యలు తీసుకుంటాం: ఎస్.ఐ.తిమ్మారెడ్డి

**సి.బెళగల్ ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** మండల పరిధిలో స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా వాహనదారుల రాకపోకలను తన సిబ్బందితో తనిఖీ చేశారు.వాహనదారులను ఉద్దేశించి



ఎస్సై తిమ్మారెడ్డి మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే సమయంలో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ వేసుకోవాలని, డ్రైవింగ్ లైసెన్సును, వాహనం యొక్క పేపర్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలియ చేశారు. అలాగే మైనర్ పిల్లలు వాహనాలను నడిపితే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పాఠశాల విద్యార్థులు బైకులపైన పాఠశాలకు వెళ్లకూడదని, బైకులపై వెళ్లి పాఠశాలలో ర్యాగింగ్ చేస్తే ఆ బైక్ను అదుపులోకి తీసుకుంటామని చెప్పారు.ఒక బైక్ పై త్రిబుల్ రైడింగ్ చేయకూడదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, శ్రీరాములు, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కంచిసముద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**హిందూపురం ఫిబ్రవరి 12సూర్య న్యూస్ :** నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి మండలము నందు బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం కంచి సముద్రం గ్రామం మరియు మైదుగోళం గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారిని శ్రీలత మాట్లాడుతూ ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య



నమోదు రైతులు చేసుకోవాలని ఈ గుర్తింపు కార్డు ఆధారంగా ప్రభుత్వ పథకాలు రైతులకు అందుతాయని తెలియజేశారు. కావున ప్రతి ఒక్క రైతు మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవాలని తెలియజేశారు.ఈ పంట నమోదు కొరకు రైతులు వారి వివరాలు ఆధార్ నంబరు మరియు ఆధార్ లింక్ అయినటువంటి ఫోను తప్పక తీసుకుపోవాలని సూచించారు. ఇందులో భాగంగా రాగి పంట సాగుపై అవగాహన కల్పించడం జరిగింది.అలాగే రాగి పంటకు కనీస మద్దతు ధర 4290 రూపాయలు క్వింటాళ్ళకు ప్రభుత్వము కొనుగోలు చేయును. కావున రబీలో రాగి పంట వేసిన రైతులు తప్పక ఈ పంట నందు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, రైతు శిక్షణ కేంద్రం సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ రుణాలు మంజూరు చేయాలి: డివైఎఫ్ఐ

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన బిసి,ఓబీసీ కార్పొరేషన్ రుణాల మంజూరు కోసం వందలాది మంది నిరుద్యోగ యువత అప్లై చేసుకున్నారని వీటిలో పారదర్శకంగా ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణాలు మంజూరు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం డేవిడ్ రాజ్ తెలిపారు.మంగళవారం డి వై ఎఫ్ ఐ కార్యాలయం లో విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గుర్రం డేవిడ్ రాజ్ మాట్లాడుతూ జిల్లా లో నిరుద్యోగ యువత గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి రుణాల మంజూరు కోసం ఎదురు చూస్తూ వున్నారని అన్నారు.గతంలో పేరుకు కార్పొరేషన్లు వుండేవని,గడిచిన ఐదు సంవత్సరాలలో ఒక్క కార్పొరేషన్ ద్వారా యువతకు రుణాలు మంజూరు చేసింది లేదన్నారు.అయితే ఇప్పుడు ఆన్లైన్లో బిసి,ఓబీసీ లకు కార్పొరేషన్ ద్వారా బ్యాంక్ అనుసంధానంగా రుణాల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు అన్నారు.ఇప్పటికే రుణాల కోసం వేలల్లో దరఖాస్తులు చేసుకున్నారు అన్నారు.ప్రస్తుతం నోటిఫికేషన్లు లేవని ఉద్యోగాల భర్తీ ఇప్పటులో లేవని కనీసం రుణాల అయిన తీసుకొని చిన్నపాటి వ్యాపారాలు చేసుకోవడానికి యువతకు




రుణాలు కాసింత ఉపయోగపడతాయని అన్నారు.అయితే రుణాల మంజూరు లో రాజకీయ జోక్యం నివారించి సెలెక్టెడ్ వ్యక్తులకే ఇస్తే ఏమి ఉపయోగకరం వుండదని అర్హులు నష్టపోతారు అన్నారు.అధికారులు పారదర్శకంగా ఇంటర్వ్యూలు జరిపి అర్హులైన అందరికీ రుణాలు మంజూరుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం అన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బా. నరసింహులు,నగర కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

3,50,000/- వేల సిఎం సహాయనిధి చెక్కును అందజేసిన

# మాజీ శాసన సభ్యులు కోట్ల సుజాతమ్మ

**డోన్ ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** పట్టణంలోని వైఎస్ఆర్ నగర్ కాలానికి చెందిన దాసరి రవి గుండె జబ్బుతో గత కొంతకాలంగా బాధపడుతున్నాడాని తెలుసున్న మాజీ శాసన


CHIEF MINISTER'S OFFICE
ANDHRA PRADESH
LOC No.23020 ; Dated: 03-02-2025

To
The Director,
Nizam'S Institute Of Medical Sciences
Panjagutta, Hyderabad-500082,
Telangana., TELANGANA.

Sir,

Sub:- CMRF - Sanction of LOC under CMRF to Nizam'S Institute Of Medical Sciences towards treatment of the individual-Reg.

Ref:- Letter from Sri Kotla Jaya Surya Prakash Reddy, MLA, Dhone, along with its enclosures.

I am to request you to extend necessary treatment to Sri/Smt Dasari Ravi, Ysnagar(U), Dhone, Kurnool from Chief Minister's Relief Fund for which Government assured an amount upto Rs. 3,50,000 (Three Lakh Fifty Thousand Rupees Only)

Necessary action shall be taken for providing treatment to the individual and submit the original bills after completion of the treatment to this office within ninety(90) days after discharge of the patient along with this original letter for reimbursement. After receipt of the original bills, the same will be scrutinized and amount will be released.

Note :- This letter of credit is valid for 30 days from the date of issue.

Yours faithfully,
Assistant Secretary, CMRF

Copy to:
Sri Dasari Ravi, Mobile: 9989730590
Sri Kotla Jaya Surya Prakash Reddy, MLA, Dhone



సభ్యులు కోట్ల సుజాతమ్మ అతనిని హైద్రాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చేర్పించారు. ఈ విషయం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆయన వైద్యానికి అయిన బిల్లులను సీఎం సహాయ నిధికి పంపించారు. బుధవారం సీఎం సహాయనిధి కింద విడుదలైన 3,50,000/-రూపాయల చెక్కును బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఎవరైనా ఆరోగ్య పరిస్థితులు బాగులేని యెడల ముఖ్యమంత్రి సహాయనిధికి అప్లై చేసుకున్నట్లయితే వారి కుటుంబానికి ఆసుపత్రి తరపున ఎంత ఖర్చు అయితే అంత ఖర్చును సీఎం సహాయ నిధి కింద విడుదల చేయడం జరుగుతుందని దీనిని డోన్ నియోజకవర్గం ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి


# జలబిందల మహోత్సవం

**పెనుగంచిప్రోలు ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ళ మహోత్సవములో భాగంగా 2 వ రోజు జలబిందెల కార్యక్రమములో 5 కుటుంబాల వారు వారిచే మున్నేరులో పూజ కార్యక్రమము నిర్వహించి అత్యంత వైభవముగా కొమ్ము బూరలు, డప్పు లు, తీన్మార్ మరియు కోలాటములతో పెనుగంచిప్రోలు గ్రామము లోని వీధుల గుండా దేవస్థానము చేరుకొ నేను జలబిందెలు తీసుకువచ్చా కుంటుబ సభ్యులు నల్లపునేని నితిన్ చౌదరి,గజ్జి శివకృష్ణ, సూరంపల్లి రామకృష్ణ,?వడ్లమూడి ప్రసాద్, కర్ల వెంకటేశ్వర్లు, ఈవో కిషోర్ కుమార్ ఎగ్జిట్ ఇంజనీర్ రమాదేవి,శ్రీనివాసరావు,సాయి నవీన్ ఆలయ అధికారులు.గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రక్తదానం చేసిన సీనియర్ రిపోర్టర్

# గద్దల మల్లికార్జున



**పామిడి ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** గుంతకల్లు పట్టణంలో రైల్వే హాస్పిటల్ నందు రక్తం అవసరమని వైద్యులు తెలుపగా బంధువులు సీనియర్ జర్నలిస్టు గద్దల మల్లికార్జున ని రక్తదానం చేయాలని తెలిపారు వెంటనే స్పందించిన గద్దల మల్లికార్జున గుంతకల్లు పట్టణంలో బ్లడ్ బ్యాంక్ దగ్గరికి వెళ్లి దానం చేశారు అనంతరం తిమ్మప్ప బంధువులు మాట్లాడుతూ స్పందించి రక్తదానం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తిప్పన్నా,హుస్సేన్,పరశురాం, హనుమంతు, ధర్మశాల,రఘు,రవిశంకర్, ఆది,రాజు,గఫూర్, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసును ఛేదించిన...

# నవాబ్ పేట పోలీసులు

**యేట్టి పండుగలో చెలరేగిన గడవ హత్యకు దారి తీసింది**

**చంపేస్తాడేమో అన్న భయంతో చంపేశాడు**

**నెల్లూరు ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** నవాబు పేట లో జరిగిన హత్య కేసును చేదించారు పోలీసులు.. యేటి పండుగలో గాలిపటాలు ఎగరేస్తూ జరిగిన వివాదమే హత్యకు ప్రధాన కారణం అని నెల్లూరు టౌన్ డిఎస్పి పి సింధు ప్రియా తెలిపారు. బుధవారం హత్య కేసు కు సంబంధించి తన కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. డిఎస్పి సింధు ప్రియా మాట్లాడుతూ పెన్నా నది ఒడ్డున ప్రతి ఏటా జరిగే యేటి పండుగ లో గాలిపటాలు ఎగరేస్తూ ప్రధాన నిందుగా ధోని పత్తి అజయ్ కుమార్ కళ్యాణ్ మధ్య ఒకరికి ఒకరిపై ఒకరు చంపుకుంటామంటూ వివాదం చెలరేగిందనీ తెలిపారు , ఈ గొడవలో. కోడూరు కళ్యాణ్ ఎక్కడ చంపుతారు ఏమో అనే భయంతో అజయ్ కుమార్ ముందే చంపేశాడని తెలిపారు... వుడ్ హౌస్ సంఘం కు చెందిన మృతుడు కోడూరు కళ్యాణ్ తల్లి కోడూరు వేలాంగణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసును చేదించిన పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నెల్లూరు పట్టణానికి చెందిన ధోనిపర్తి అజయ్ కుమార్, మురుగన్ అజిత్, అచ్చం గౌడ్, శివకుమార్, అలీజింగ్ ఉదయ్ కిరణ్,వింజమూరు సురేంద్ర,కొట్టే రమేష్ లతో కలిసి కళ్యాణను అతి కిరాతకంగా మోటార్ సైకిల్ పై వెళ్లి తమ వెంట తీసుకువచ్చిన కత్తులతో మృతిని విచక్షణారహితంగా పొడిచి పొడిచి చంపినట్లు నేరము అంగీకరించారని డిఎస్పి తెలిపారు ..నెల్లూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి సింధు ప్రియా నేతృత్వంలో నవాబుపేట చెందిన సిఐ షేక్ అన్వర్ భాష ఎస్సైలు షేక్ రహిమాన్,కే శివయ్య మరియు సిబ్బంది సహకారంతో దర్యాప్తు క్షుణ్ణంగా జరిపి ముద్దాల నదుపులో తీసుకోవడం జరిగిందని చెప్పారు. అలాగే భవిష్యత్తులో ఎవరైనా ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడితే వారిపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అంతేకాకుండా ఇటువంటి వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేయడం పిడి యాక్ట్ కేసులు పెట్టడం లాంటి జరుగుతుందని ఆమె తెలిపారు. చిన్నచిన్న గొడవలకు సర్దుకొని పోవాలి తప్ప హత్యలకు దారి తీసే విధంగా చర్యలు ఉండకూడదని ఆమె హితవు పలికారు. ప్రజలు ఎవరైనా ఇటువంటి వ్యక్తులకు సంబంధించి సమాచారం నెల్లూరు పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ కు అందించిన యెడల వారిది సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని ఆమె చెప్పారు. వీరి వెంట నవాబ్ పేట పోలీస్ సిబ్బంది ఉన్నారు.




## కొండాపురం తహశీల్దార్ కార్యాలయాన్ని...

# ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**ఎమ్మార్వో డి టి కార్యాలయంలో లేకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే**

**కార్యాలయానికి వచ్చిన అర్జీ దారులను గౌరవించి వారి సమస్యలను పరిష్కరించాలని సిబ్బందికి ఎమ్మెల్యే ఆదేశాలు**

**ఉదయగిరి ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** కొండాపురం మండలం తహశీల్దార్ కార్యాలయాన్ని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ బుధవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహశీల్దార్ కోర్టు పనిమీద కోర్టుకు వెళ్లగా డిప్యూటీ తహశీల్దార్ డిక్టేషన్ పై రామాయపట్నం పోర్టుకు వెళ్లారు. ఆర్ ఐ కన్ను ఆపరేషన్ నిమిత్తం సెలవు లో ఉండగా, సీనియర్ అసిస్టెంట్, మరియు కొంతమంది వీఆర్వోలు మాత్రమే కార్యాలయంలో ఉన్నారు. దీంతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అసహనం వ్యక్తం చేశారు. వివిధ సమస్యల పరిష్కారం, సర్టిఫికెట్ల నిమిత్తం వారి పనులు మానుకొని కార్యాలయానికి వస్తే వారికి ప్రాధాన్యత కలిగిన అధికారులు అందుబాటులో లేకపోతే వారి సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని, అక్కడ ఉన్న రెవెన్యూ సిబ్బందిని ప్రశ్నించారు. కార్యాలయానికి వచ్చిన అర్జీదారులను గౌరవించి వారి పనులు జరిగేలా చూడాలన్నారు. లేదంటే వారికి సరైన సమాధానం చెప్పి ఇన్ని రోజుల లోపల పరిష్కారం అవుతుందని చెప్పి ఆ తేదీకి పరిష్కరించాలన్నారు. పరిష్కారం కానీ సమస్యలను, అవి ఎందువల్ల కావు వివరంగా తెలియపరచాలన్నారు. వైసీపీ నాయకుల, పెత్తనాలను



అరికట్టాలన్నారు. దొడ్డి దారిన ఇంకా వారు అక్రమాలకు పాల్పడుతున్నారని, వారికి సహకరించిన అధికారులను ఉపేక్షించేది లేదని తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయానికి సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. 19 మంది వీఆర్వోలు ఉండవలసి ఉండగా, పదిమంది మాత్రమే ఉన్నారని, పబ్లిక్ టాయిలెట్స్, పహరీ లేదని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సిబ్బంది భర్తిని త్వరలోనే పరిష్కరిస్తానని, పహరి, టాయిలెట్స్, ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అవకతవకలు లేకుండా రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, మీరు పరిష్కారం చేయనందునే, అర్జీలు నేరుగా నా దగ్గరకు వస్తున్నాయని, అలా జరగకుండా సమస్యలు పరిష్కారం చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు దామ మహేశ్వరరావు, టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ నెంబర్ తాటికొండ అనూష, మాజీ మండల ఉపాధ్యక్షులు చంద్రబాబు నాయుడు, సర్పంచ్ పూసల వెంగప్ప నాయుడు, మాజీ మండల కన్వీనర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఫలితాలలో సత్తా చాటిన

# వేదవ్యాస డిగ్రీ కాలేజి విద్యార్థులు

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** యోగి వేమన యూనివర్సిటి డిగ్రీ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో శ్రీ వేదవ్యాస డిగ్రీ కాలేజి విద్యార్థి ,విద్యార్థినులు యూనివర్సిటి స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ ఎల్. నాగేశ్వర రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసారు. మొదటి సెమిస్టర్ బియస్సీ విభాగంలో డి. నరేంద్ర 10 /10 , యు. యస్. లైబా 10 /10 , జి. మద్దిలేటి 9.5, యస్. రేణుక 9.5, ఎ. సుప్రజ 9.0, యస్. సాయి వెంకట్ 9.0, టి. మానస 9.0, బి.కామ్ కంప్యూటర్ విభాగంలో జి. అనిత 9.5, జి. హరిత 9.5, యస్. సబీనా బీ 9.0, యస్. రబియా 9.0, యస్. శిరీన్ – 9.0, మూడవ సెమిస్టర్ బియస్సీ విభాగంలో సి. సునంద 9.65, జి. గౌస్ బి 9.40, డి. ప్రణీత 9.35. బి.కామ్ కంప్యూటర్ విభాగంలో డి. నీరజ 9.0, బి. అనిత 8.95, కె. పూజిత 8.95, పి. భారతి 8.90. ఐదవ సెమిస్టర్ యం.పి.సిఎస్ విభాగంలో యస్. చాంద్ బి 9.33, యు.నాగేశ్వరి 9.13, ఎ. నాగ సుష్మిత 9.08. యం.యస్.సియస్ విభాగంలో ఎం. పూజిత 9.03, జి. జ్యోతి స్వరూప్ 9.02, యస్. మహమ్మద్ అల్తాఫ్ 8.77. బి.కామ్ కంప్యూటర్ విభాగంలో ఎస్. అతిఫా బాను 8.81, బి. షామీరా 8.59, వై. శరణ్య రెడ్డి 8.54. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ జి.సుదర్శన రెడ్డి,యన్.యస్.యస్ కోఆర్డినేటర్ రామలక్ష్మిరెడ్డి, నాగరాజ, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.



**కంబదహాళ్ గ్రామవాసికి 6,50000 రూపాయల సీఎం సహాయనిది**

# చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

**సి.బెళగల్ ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** కొడుమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి గృహంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం సహాయనిది చెక్కులను ఎమ్మెల్యే గృహంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా,సి.బెలగల్ మండలంలోని కంబదహాల్ గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి కుమారుడు ఓజం భీమేశ్వర్ రెడ్డి, బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా, బాధితుడికి చికిత్సకు అవసరమైన డబ్బు లేనందు వలన, హైదరాబాద్ కు చెందిన అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ వారి సూచన మేరకు,చంద్రశేఖర్ రెడ్డి గారు, కోడుమూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిని మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డి.విష్ణువర్ధన్ రెడ్డి సంప్రదించగా,ఎమ్మెల్యే దస్తగిరి 3 రోజులలో తన లెటర్ ప్యాడ్ ద్వారా వెంటనే 6,50,000 వేల రూపాయలను, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు చేయించారు. ఈ సందర్భంగా చెక్కును ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి బాధితుడికి అందజేశారు. బాధితుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి . చంద్రబాబు నాయుడుకు, కోడుమూరు టిడిపి ఇన్చార్జి డి విష్ణువర్ధన్ రెడ్డికి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## వ్యాస రచన పోటీలో విజేతలకు బహుమతులు

# అందజేసిన ఎమ్మెల్యే సత్యానందరావు

**రావులపాలెం ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** రావులపాలెం గ్రామంలో సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీల్లో విజేతలకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విజేతలను సత్యానందరావు అభినందించారు.అలాగే ఈ పోటీలు నిర్వహించిన సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులను ఎమ్మెల్యే సత్యానందరావు అభినందించారు.ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, పడాల కొండారెడ్డి, చిన్న కె వి, సిద్దిరెడ్డి శ్రీను, కోట వెంకటేశ్వరరావు, వెలగల శ్రీనివాస్ రెడ్డి, నందం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలకు ఇబ్బంది కలగకుండా

# వీధి కుక్కల నియంత్రణకు చర్యలు

**చిలకలూరిపేట ఫిబ్రవరి 12సూర్య న్యూస్ :**

దీర్ఘ కాలంగా పట్టణ ప్రజలను ఇబ్బంది పెడుతున్న వీధి కుక్కల సమస్యకు ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు చెక్ పెట్టారు.మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు చూపిన ప్రత్యేక చొరవతో బుధవారం నాడు పట్టణ ప్రజలకు వీధి కుక్కల బారి నుండి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్నేహ యానిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ హర్యానా వారి ఆధ్వర్యంలో యానిమల్ బర్త్ కంట్రోల్, యాంటీ రేబీస్ కార్యక్రమాన్ని పట్టణంలోని పురుషోత్తమ పట్నం,శాంతి నగర్, సుభాని నగర్, సుబ్బయ్య తోట తదితర ప్రాంతాల్లో చేపట్టారు. ఏజెన్సీ వారు పట్టుకున్న వీధి కుక్కలను పై అధికారుల సూచనల మేరకు కుక్కల సంతాన నిరోధానికి, అలాగే యాంటీ రేబీస్ టీకాలు వేసేందుకు ఒంగోలు తరలించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రీ హరిబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో శానటరీ ఇనస్పెక్టర్లు రమణరావు, సునీత,మేస్త్రీలు,సచివాలయ సెక్రటరీ లు పర్యవేక్షించారు.




# తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు సాధించాలి

**రైతులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి...వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు పాటించాలి: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** పంటల సాగు వ్యయాన్ని తగ్గించి, అధిక దిగుబడులతో పాటు మెరుగైన ఆదాయాలు పొందాలనే లక్ష్యంతో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. జగ్గయ్యపేట మండలంలో పర్యటించి, క్షేత్రస్థాయిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఇందులో భాగంగా అనుమంచిపల్లి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రస్తుతం సాగులో ఉన్న పంటలు, ఉపయోగిస్తున్న ఎరువులు, వాటి లభ్యత తదితర వివరాలను రైతులను అడిగారు. రోజువారీ వ్యవసాయ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు అవసరాలేంటో తెలుసుకున్నారు. వ్యవసాయ యంత్ర పరికరాల అవసరాన్ని, కోతుల బెడద గురించి రైతులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులు తాము సాగుచేస్తున్న పంటలకు సంబంధించి ఎప్పటికప్పుడు ఎదురయ్యే సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని, వాటి పరిష్కారానికి ప్రణాళికా యుత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించేలా రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలను అనుసరించాలని, అవసరమైన సహాయ సహకారాలు అందించేం దుకు జిల్లా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అగ్రీ కనెక్ట్ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థులను పొలానికి తీసుకెళ్లి ఇప్పటినుంచే పంటలు, నేలలు, భూసారం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తు న్నట్లు వివరించారు. పూర్తిస్థాయిలో పనిచేసేలా ఎస్డబ్ల్యూపీ కేంద్రాలు కలెక్టర్ లక్ష్మీశ జగ్గయ్యపేట మండలంలోని పోచంపల్లి గ్రామంలోని ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాన్ని (ఎస్డబ్ల్యూపీసీ) పరిశీలించారు. సేంద్రియ ఎరువు తయారీ ప్రక్రియను పరిశీలించారు. స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని కార్యకలాపాలు కొనసాగించాలని ఆదేశించారు.జిల్లాలో 286 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న 264 ఎస్డబ్ల్యూపీసీలను పూర్తిస్థాయిలో పనిచేసేలా చూస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కేంద్రాలు లేని 22 గ్రామ పంచాయతీల్లో వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడిం చారు. ఏవైనా మరమ్మతులు అవసరమైతే వెంటనే పూర్తిచేసి, నిర్వహణలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అన్ని కేంద్రాల్లోనూ వర్మీ సీడింగ్ జరిగేలా అధికారులకు ఆదేశాలిచ్చిన ట్లు తెలిపారు.కలెక్టర్ లక్ష్మీశ పోచంపల్లి గ్రామంలో డీఎంఎఫ్ నిధులతో చేపట్టిన 2.5 కి.మీ. బీటీ రోడ్డును పరిశీలించారు. రోడ్లకు సంబంధించిన కొలతలు, రికార్డులను పరిశీలించారు.పర్యటనలో కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, పంచాయతీరాజ్ ఎస్ఈ జెడ్ రమేష్,వ్యవసాయ శాఖ ఏడీ భవాని, మండల వ్యవసాయ అధికారి వి.వరలక్ష్మి తదితరులున్నారు.





### వేడుకలకు దూరంగా బాధ్యతలకు దగ్గరగా

# 52 మంది స్వచ్ఛంద రక్తదానం

**గుంతకల్లు ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** పట్టణం స్థానిక గోపి బ్లడ్ బ్యాంక్ నందు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవాస్ఫూర్తితో గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ బాధ్యుడు వాసగిరి మణికంఠ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన శ్రేయోభిలాషులు, జనసైనికులు, జనసేన నాయకులు 52 మంది స్వచ్ఛంద రక్తదానం చేశారు. అనంతరం జనసేన నాయకులు పవర్ శేఖర్ మాట్లాడుతూ జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయ సాధకుడు మా ఆత్మీయ నాయకుడు, సమస్యలపై నిత్యం పోరాటం చేసే వ్యక్తి, అన్నా అంటే సాయం చేసే మంచి మనసున్న మహారాజు మా అన్నయ్య వాసగిరి మణికంఠ జన్మదినాన్ని పురస్కరించుకుని వేడుకలకు దూరంగా బాధ్యతలకు దగ్గరగా పదిమందికి ఉపయోగపడే రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని ముఖ్యంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి యువకులు, జనసేన శ్రేణులు స్వచ్ఛందంగా తరలి రావడం చాలా సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్ ,జనసేన పార్టీ సీనియర్ నాయకులు కసాపురం నంద, పామయ్య, కొనకొండ్ల శివ, రామకృష్ణ, అమర్,ధోనిముక్కల విజయ్, పరశురాం, గాజుల రఘు,సూరి, మంజునాథ్, ఆటో రామకృష్ణ,అజయ్, ప్రకాష్, ఆటో కృష్ణ, బర్మాశాల శేఖర్, శివ, భాష, అనిల్, మైనార్టీ నాయకుడు దాదు, సీనా, చికెన్ మధు, తదితరులు పాల్గొన్నారు.




# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** మండలంలోని కమలపాడు రోడ్డు లో గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో కడప జిల్లా వేంపల్లి వాస్తవ్యులు వేల్పుల శేఖర్,భార్య ముని కీర్తి వారి పెళ్లి రోజు శుభ సందర్భంగా ఆశ్రమంలోని వారికి అన్నదానం చేయాలనుకున్నారు. కుటుంబంతో కలిసి అగాపే ఆశ్రమానికి వచ్చి ఆశ్రమంలో ఉంటున్న అందరికీ భోజనాలు సిద్ధపరిచి అన్నదానం చేశారు. కూతురు త్రివిధ, అమ్మ వెంకటలక్ష్మమ్మ, నాన్న రామాంజనేయులు, అత్త విజయలక్ష్మి, మామ ముని ప్రసాద్,బావ మునీంద్ర, కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు పాల్గొన్నారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా పెళ్లిరోజు శుభాకాంక్షలు చెప్తూ వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.



### జర్నలిస్టులకు క్రికెట్ కిట్ అందించిన

# చిలకం రాజగోపాల్

**పామిడి ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** అనంతపురం నందు ఆర్డిటి స్టేడియం లో ఈనెల 17వ తారీకు నుండి జర్నలిస్ట్ క్రికెట్ ఆటల పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీలలో పామిడి పట్టణంలో ఉన్న పాత్రికేయులు క్రికెట్ టీం ఏర్పడి పాల్గొంటారు విషయం తెలుసుకున్న కావలసిన క్రికెట్ కిట్టు పామిడి ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ మెంబర్ పాత్రికేయులకు కిట్టు అందించారు. అనంతరం చిలకల రాజగోపాల్ మాట్లాడుతూ క్రికెట్ ఆడుతున్నారని తెలుసుకొని క్రికెట్ కిట్టు అందించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు అనంతరం పాత్రికేయులు మాట్లాడుతూ మీరు మాకు సాయం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కత్రిమల సుబ్బు,రాచేపల్లి శీన, మల్లికార్జున,శివ,లాలూ నాయక్ , రామ్మోహన్ రెడ్డి,కిరణ్,బీమా తదితరులు పాల్గొన్నారు.




# మాదకద్రవ్య రహిత సమాజమే లక్ష్యం

**విజయవాడ ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రిస్ప్, యస్ పి వై ఎమ్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో మాదక ద్రవ్యాల వినియోగానికి చెక్ పెట్టేందుకు నిర్వహించిన "నవచేతన" కార్య క్రమానికి విశేష స్పందన లభి స్తుంది. కే బీఎన్ కళాశాలలో ప్రారంభమైన అవగాహన కార్య క్రమంలో రెండో రోజు కూడా పశ్చిమలోని వివిధ కళాశాలల, పాఠశాలల అధ్యాపకులు, ఉపా ధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రముఖ ట్రైనర్లు గ్యారీ రైడ్,బీలాల్ అహ్మద్, రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ ల మోటివేషన్ తో అధ్యాపకులు, ఉపాధ్యాయులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఉపాధ్యాయులకు శిక్షణను ఇవ్వటం సంతోషకరమన్నారు. ప్రస్తుత రోజుల్లో అన్ని ప్రాంతాల్లో మత్తు పదార్థాలు వినియోగం అధికంగా ఉందని ఇది ఒక సామాజిక సమస్యగా పరిగణిస్తుందన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేసి ఉపా ధ్యాయుల్లో, తల్లిదండ్రులలో అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యులను చేయడం ద్వారా మాదకద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించవచ్చు అన్నారు. సుజనా ఫౌండేషన్ ఆపరేషన్స్ హెడ్ వీరమాచనేని కిరణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి పశ్చిమ నియోజక వర్గాన్ని మాదకద్రవ్యరహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం ద్వారా మాదకద్రవ్యాల వినియోగాల వలన కలిగే నష్టాలను విద్యార్థి దశ నుంచి వివరించి చెడు వ్యసనాలను దూరం చేయి చ్చున్నారు. ఈ సెమినార్ లో క్రిస్ప్ స్వచ్ఛంద సంస్థల సిబ్బంది మనీషా, నేహా, సుజనా ఫౌండేషన్ సిబ్బంది హరీష్, చింతాసృజన్, మంతెన తరుణ్ తదితరులు పాల్గొన్నారు.




### వైభవంగా యాధవేంద్ర తీర్థుల

# ఆరాధన ఉత్సవాలు





**మంత్రాలయం ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** తెలంగాణ రాష్ట్రం నారాయణ పేట జిల్లా కృష్ణ మండలం ముడుమాల గ్రామంలో కృష్ణ నది ఒడ్డున బృందావనస్థులైన యాధవేంద్ర తీర్థుల ఆరాధన ఉత్సవాల్లో మంత్రాలయం మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థుల పాల్గొన్నారు. పీఠాధిపతులకు గ్రామస్థులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. యాధవేంద్ర తీర్థుల బృందావణానికి శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థుల పంచామృతాభిషేకం నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో తో సుందరంగా అలంకరించి మంగళారతి సమర్పించారు. భక్తులకు ఫలమంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

# భూ ఆధార్‌తో కార్పొరేట్లకు పంట... కౌలు రైతులకు తీరని మంట

### రైతు, కౌలు రైతుల సంఘాలు, వ్యవసాయ నిపుణులతో చర్చించాకే భూ ఆధార్ అమలు చేయకండి :ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం

**రుద్రవరం ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** రైతులకు వివిధ రకాల పథకాల అమలు కోసం అని కేంద్ర ప్రభుత్వం భూ ఆధార్ పేరుతో ఫార్మర్ రిజిస్ట్రీ అంటూ రైతుల పొలం పాస్ బుక్, 1%దీ% అడంగల్, ఆధార్ కార్డ్, సెల్ నంబర్ వ్యవసాయ అధికారులకు ఇచ్చి 11 నంబర్లతో కూడిన విశిష్ట సంఖ్యను రైతుకు ఇచ్చుటకు పూనుకున్నది. దీనివల్ల రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందుతాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పుచున్నవి. వీటి అమలు వల్ల రాష్ట్ర రైతాంగానికి కౌలు రైతులకు నష్టం కలుగుతుందని, కేవలం కార్పొరేట్ సంస్థలకు మేలు చేయుటకు విధానం అమలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహా య కార్యదర్శి టి. రామచంద్రుడు ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూఇటీవల కేంద్ర ప్రభుత్వం డిజిటల్ అగ్రి మిషన్ పేరుతో దేశంలో ఉన్న 11 కోట్ల మందికి పైగా రైతాంగం యొక్క వివరాలను డిజిటలైజేషన్ చేయాలని లక్ష్యంగా పెట్టుకోందని, అందుకోసం బడ్జెట్లో 2,817 కోట్ల రూపాయలను కేటాయించిందని, రైతుల వివరాలను డిజిటలైజేషన్ చేయటం ద్వారా కార్పొరేట్ శక్తులకు రైతుల సమాచార మంతా ఇచ్చి సన్నా చిన్నకారు రైతుల ,కౌలు రైతుల భవిష్యత్తుపై గొడ్డలి వేటు వేయడానికి సిద్ధపడుతుందన్నారు. ఈ డిజిటలైజేషన్ ద్వారా ఏ ప్రాంతంలో ఏ రైతులు ఏ పంట ఎంత విస్తీర్ణంలో వేశారో వివరాలన్నీ కార్పోరేట్ మరియు మార్కెట్ శక్తులకుఅందిస్తారు. తద్వారా మార్కెట్ శక్తులు రైతులు పండించిన పంటల వివరాలను బట్టి ఏ పంట ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశారు తెలుసుకొని ఆ



పంటలకు మద్దతు ధరలను అమలు చేయకుండా రైతాంగాన్ని ,కౌలు రైతులను మోసం చేస్తారు అన్నారు. అలాంటి కేంద్ర ప్రభుత్వ ప్రక్రియను ఆంధ్ర రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి ఉవ్విళూరుతూ వేగంగా అమలు చేయడానికి ప్రయత్నం చేయటం సరైనది కాదు అన్నారు. భూ ఆధార్ పొందిన వ్యక్తులకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సంక్షేమ పథకాలు పంట రుణాలు , పంటల నష్టపరిహారం , పంటల భీమా , పంట అమ్ముకోవడం లాంటి వన్ని వర్తిస్తాయని చెబుతున్నారు . దేశంలో ఉన్న పరిస్థితికి భిన్నంగా ఆంధ్ర రాష్ట్రంలో నూటికి 70 నుండి 80 శాతం భూమి కౌలు రైతులు సాగు చేస్తున్నారు. మరి ఈ రాష్ట్రంలో ఉన్న ప్రత్యేక పరిస్థితి రిత్యా కౌలు రైతులను ఏ విధంగా ఈ పథకంలో చోప్పిస్తారు ప్రభుత్వ పథకాలు కౌలు రైతులకు ఎలా అందిస్తారనే విషయాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు .ఇప్పటికే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పంటలకు మద్దతు ధరలు అందక పోవటమే కాకుండా గత సంవత్సరం వచ్చిన ధరలు కూడా నేడు రైతాంగానికి దక్కలేదు కాబట్టి భూ ఆధార్ ప్రక్రియను వెంటనే 11 నిలుపుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కమిటీగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయలు రైతులకు కౌలు రైతులకు ఇవ్వడానికి ఉత్సాహం చూపని ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం డిజిటల్ అగ్రి మిషన్ ని ఆంధ్ర రాష్ట్రంలో అమలు చేయడానికి శరవేగంతో ముందుకు కదలటం సరైంది కాదన్నారు. రైతు సంఘాలు,కౌలు రైతుల సంఘాలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు ,వ్యవసాయనిపుణులు తదితరులతో విస్తృతమైన చర్చలు జరిపి రైతులను, కౌలు రైతులను రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను కోరారు. అందుకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వ అడుగుల కు మడుగులు ఒత్తుతూ చర్యలు తీసుకుంటే రైతాంగం యొక్క ఆగ్రహానికి గురి కావలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు రాజా నాయక్, నాయకులు శంకర్, తెలుగు నరసింహులు పాల్గొన్నారు.

# దేవనకొండ తాసిల్దార్ గా ప్రసాద్ రాజు



**దేవనకొండ ఫిబ్రవరి 12 సూర్య న్యూస్:** మండల తహసీల్దార్‌గా ఏ.ఎం ప్రసాద్ రాజు బుధవారం బాధ్యతలు స్వీకరించా రు. పత్తికొండ ఆర్డిఓ కార్యాలయం నుంచి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎమ్మార్వో రిటైర్మెంట్ అయినందున ఆయన స్థానంలో వీరు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది టిడిపి నాయకులు నూతన తహసీల్దార్ కు పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదివేల

# వాటర్ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**యాడికి ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** గుత్తి మండలం తొండపాడు గ్రామంలోని బోలికొండ రంగనాథస్వామి తిరునాళ్ల సందర్భంగా రాయలచెరువు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంచినీళ్లు మరియు మజ్జిగ 10000 వేల ప్యాకెట్లను స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులకు పంచడం జరిగింది. శ్రీ బోలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసిన భక్తులకు దాహార్తి తీర్చడానికి ఈ కార్యక్రమం నిర్వహించామని రాయలచెరువు లయన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా సూర్యనారాయణ, జోనల్ చైర్మన్ రవి కుమార్ రెడ్డి, చార్టెట్డ్ ప్రెసిడెంట్ రవి ప్రసాద్, సెక్రటరీ రామకృష్ణ, ట్రెజరర్ రామ్మోహన్ రెడ్డి, సత్యనారాయణ, ఇస్మాయిల్, మురళీకృష్ణ, అల్లా బకాష్, మాదాల ప్రసాద్, లియో ప్రెసిడెంటు మంజునాథ, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.






### రాజపూడి-మన్యంవారిపాలెం రోడ్డు పరిశీలించిన

# జనసేన జగ్గంపేట ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్

**కాకినాడ /జగ్గంపేట బ్యూరో ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** జగ్గంపేట మండలంలో రాజపూడి నుండి మన్యవారిపాలెం వెళ్లే రోడ్డును బుధవారం జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ పరిశీలించారు. ఈ రహదారి అధ్వానంగా తయారవడంతో కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్డు పనులు ప్రారంభించారు. అయితే పనులు ప్రారంభించి రెండు నెలలు గడుస్తున్న పూర్తి చేయకపోవడంపై ఆయా గ్రామస్తులు ఈ విషయాన్ని జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన పరిశీలించడం జరిగింది. ఈ రోడ్డు పనులను మండల స్థాయి అధికారులు పట్టించుకోకపోవడం కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా రాళ్లు లేచిపోవడంతో ఆ రహదారిపై ప్రయాణించడానికి నానా అవస్థలు పడుతున్నామని ఆ గ్రామస్తులు తుమ్మలపల్లి రమేష్ ముందు వాపోయారు. దీనిపై తుమ్మలపల్లి రమేష్ వెంటనే పంచాయితీ రాజ్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. తక్షణం మండల స్థాయి అధికారులు ఈ రోడ్డు నిర్మాణంపై దృష్టి సారించి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గండికోట శ్రీను, మారోతి సూర్యచంద్రం, కానాటి శ్రీను, అప్పన్న, బొడ్డు అప్పలరాజు, మొగులు ఏసు, నెమ్మది నరసింహ మూర్తి, కంద్రపు ప్రసాద్, నక్క వెంకన్న, గొంతున రాంబాబు మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



### మాఘమాస పౌర్ణమి సందర్భంగా....

# శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**యాడికి ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** మండలంలోని మెయిన్ బజార్ లో వెలసిన శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లికి మాఘ పౌర్ణమి సందర్భంగా పౌర్ణమి పూజ నిర్వహించారు ఉదయము సుప్రభాత సేవ గంగా స్నానము పంచామృతాభిషేకము నూతన వస్త్రాల సమర్పణ కుంకుమార్చన రకరకాల పూలతో అలంకరించి అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం అంతా పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.



### గ్రాడ్యుయేట్ అభ్యర్థి ఆలపాటి రాజా అఖండ విజయానికి...

# అందరూ సమన్వయంతో పని చేయాలి

### జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సత్యకుమార్ యాదవ్

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని, అందరు సమన్వయంతో పనిచేసి ఎన్డీఏ కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి, మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ రాజా కి అఖండ విజయం చేకూర్చాలని ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మాత్యులు సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. విజయవాడలో సుజన వెన్యూ కన్వెన్షన్ హాల్లో బుధవారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల గురించి ఉమ్మడి కృష్ణాజిల్లా ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని, శాసనమండలి సభ్యులు పరుచూరి అశోక్ బాబు , ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీ నెట్టెం రఘురాం, ఎన్నికల పరిశీలకురాలు, ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి , ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను , గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ ఆలపాటి రాజా , ఉమ్మడి కృష్ణాజిల్లా సహచర ఎమ్మెల్యేలతో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో 13,510 పట్టభద్రులు ఓటు నమోదు చేసుకున్నారని వెల్లడించారు. ఇప్పటికే మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా సమావేశాలు నిర్వహించామని పేర్కొన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కుటుంబ సభ్యులు డోర్ టు డోర్ తిరుగుతూ పట్టభద్రులను నేరుగా కలుస్తూ ఆలపాటి రాజా గారికి తొలి ప్రాధాన్యత ఓటును 1 అంకెపై వేసి గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల పరిశీలకురాలు, ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి కూడా ఇప్పటికైనా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిం చారని వెల్లడించారు. సోషల్ మీడియాతో పాటు, అన్ని విధాలుగా ప్రచారాన్ని ముమ్మరం చేశామన్నారు. తను కూడా ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి పట్టభద్రులతో నేరుగా మాట్లాడి ఆలపాటి రాజా విజయానికి కృషి చేస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగా ప్రతి 30 మంది పట్టభద్రులకు ఒక పరిశీలకుడిని నియమించా మన్నారు. ఓటు నమోదు చేయించటం ఎంత ముఖ్యమో, ఆ ఓటర్ పోలింగ్ బూత్ కి వెళ్లి ఓటు వేసే విధంగా కూడా చూడటం కూడా అంతకంటే ముఖ్యమన్నారు. సార్వత్రిక ఎన్నికలకు, ఎమ్మెల్సీ ఎన్నికలకు వ్యత్యాసం వుంటుందన్నారు. ఓటర్లకు తొలి ప్రాధాన్యత ఓటు వేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
గురువారం 13 ఫిబ్రవరి, 2025

# రక్తదానం చేయండి – ప్రాణదాతలు కండి

**హొళగుంద ఫిబ్రవరి 12 సూర్య న్యూస్:** ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని చిన్నహ్యట ప్రకాష్ అన్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ బళ్ళారి



ఓపిడి హాస్పిటల్ నందు తాను 3 వ సారి రక్త దానం చేయడం జరిగిందన్నారు.కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు బి, పాజిటివ్ రక్తం అవసరం ఉన్నందువల్ల చరవాణి ద్వారా సమాచారం తెలుసుకుని స్పందించి వెంటనే బళ్లారి కెళ్ళి రక్తదానం చేయడం జరిగిందన్నారు.రక్తదానం చేయడంవల్ల ఎందరో పోయే ప్రాణాలు నిలబట్టే అవకాశాలు ఉన్నాయన్నారు.అందుకే ప్రతి ఒక్కరూ రక్తదానంలో ముందుండాలని పిలుపునిచ్చారు.

### ముఖ్యమంత్రి కందుకూరు పర్యటనకు

# ఏర్పాట్లు పరిశీలన

**కందుకూరు ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 15 వ తేది శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాలోని





కందుకూరు పట్టణంలో పర్యటించను న్నారు. ప్రతి నెలా మూడవ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృష్ట్యా, ఈ నెలలో జిల్లాలోని కందు కూరు నియోజకవర్గం లో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, ఎం ఎల్ ఎ ఇంటూరి నాగేశ్వరరావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ సంపత్ కుమార్ , స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ యం డి అనిల్ కుమార్ రెడ్డి, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, కందుకూరు సబ్ కలెక్టర్ టి శ్రీ పూజ, ఇతర అధికారులతో కలసి కందుకూరు పట్టణం లోని వివిధ ప్రాంతాలను పరిశీలించారు. తొలుత స్థానిక టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ను పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. అనంతరం టిడ్కో ఇళ్ల సముదాయం, వాసవీ నగర్, ఇతర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ప్రజలతో ముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడేందుకు ఏర్పాటు చేస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. స్థానిక శాసన సభ్యులు, అధికారులతో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పై చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటన కు అన్ని ఏర్పాట్లు పక్కాగా నిర్వాహించాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. సరైన పోలీస్ బందోబస్తు, బారికేడింగ్, స్టాల్స్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

### వీరరాఘవుల విజయానికి

# సహకరించండి

**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు**

**కాకినాడ /సామర్లకోట ఫిబ్రవరి 12సూర్య న్యూస్** తూర్పు,పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి దిడ్ల వీరరాఘవుల విజయానికి ఎమ్మెల్సీ ఓటర్లు అందరూ



సహకరించాలని తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు కోరారు. ఉపాధ్యాయ వృత్తిలో 40 ఏళ్ళు సేవలు అందించి అనేక ఉపాధ్యాయ సమస్యలపై పోరా టాలు చేసిన అనుభవజ్ఞుడు డి వి రాఘవులను ఈనెల 27 వ తేదీన జరిగే పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలలో విజయం చేకూరిస్తే పట్టభద్రుల, ఉపాధ్యాయ, ప్రజ సమస్యలపై శాసనమండలిలో గళం విప్పేందుకు అవకాశం ఉంటుందని దీనికి ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ దిడ్ల వీరరాఘవుల కు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి విజయం అందించాలని కోరారు. మనందరి తరపున ఎవరైనా నిజాయితీగా నిలబడ్డారు అంటే అది పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమేనని మన సమస్యలపై శాసనమండలిలో గళం ఎత్తేవారన్నారు. అనేక ప్రజా పోరాటాలకు అండగా నిలిచే వారిని శాసన మండలికి తీసుకువెళ్లి ప్రజల గొంతుకగా నిలబెట్టాలని అన్నారు. దీనిలో భాగంగా పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు ఆయన పర్యటించి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెక్రటరీ నరవ సురేష్ కుమార్, ప్రజా సంఘాల నాయకులు కరణం ఏడుకొండలు, దారబాని కృష్ణ,చల్లా మహేష్,పసుపులేటి వీరబాబు,దారబాని సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

### అందరి సహకారంతో కసాపురం

# ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

**: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

**గుంతకల్లు ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి



మరియు గుమ్మనూరు శ్రీనివా సులు ఎంతో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం శ్రీ కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని అనంతరం ఏర్పాటు చేసిన ఆలయ అభివృద్ధి కమిటీ సమావేశం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పుణ్యక్షేత్రం అయిన కసాపురం దేవాలయం మన నియోజకవర్గం లో వుండడం నిజంగా మన అదృష్టం అని కసాపురం గ్రామ ప్రజలు మరియు ఆలయ కమిటీ అధికారులు మరియు నాయకుల సహకారం తో ఆలయాన్ని అభివృద్ధి చేసుకుందామని ఈ సమావేశం లో ఉన్న ఎవరైనా అభివృద్ధికి సలహాలు సూచనలు ఇవ్వాలని అందరు కలసికట్టుగా దేవాలయాన్ని అభివృద్ధి బాటలో నడుపుదాం అని గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు నియోజకవర్గం ముఖ్యనాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ పెట్టుబడి అధిక దిగుబడులపై రైతన్నలకు అవగాహన

**సేంద్రియ ఎరువులు- రైతుకు నేస్తాలు**

**మహానంది ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** సేంద్రియ ఎరువులు రైతన్నలకు నేస్తాలని తద్వారా అధిక పంటల దిగుబడి పెంచడానికి రైతన్నలు సేంద్రియ ఎరువులను ఉపయోగిస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని వినూత్న ఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బిల్లా రాజేష్ యాదవ్, ఏ ఎన్. వినీత్ లు అన్నారు. బుధవారం నంద్యాల జిల్లా మహానంది మండలం నంది పల్లె గ్రామంలో వినూత్న ఆగ్రోటిక్ఎల్.ఎల్.పి ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువులపై క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించారు. పంటల సాగు విషయంలో రైతులు అనేక సమస్యలను కంపెనీ ప్రతినిధులతో సంప్రదించారు. పంటల తెగుళ్ల తట్టుకుని అధిక దిగుబడి సాధించింది వినూత్న అగ్రి టెక్ ఎల్.ఎల్. పి వారి ఉత్పత్తులైన సేంద్రియ ఎరువులను రైతు సోదరులు వాడటం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు.రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్




జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్ 6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### నేడు శ్రీ శివ లక్ష్మి చెన్నకేశవ స్వామి ప్రాంగణంలో తాడపత్రి మున్సిపల్ చైర్మన్

# జెసి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం

**యాడికి ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని మెయిన్ బజార్లో వెలసిన శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరపడానికి ముందస్తు





సన్నాహకంగా గ్రామస్తులు అధికారులతో తాడపత్రి మున్సిపాలిటీ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి గురువారం ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నారని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గోర్తి రుద్రమ నాయుడు తెలియజేశారు. ఈ సంవత్సరం శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు మార్చి ఏడవ తేదీ మొదలై 14 వ తేదీ రథోత్సవంతో ముగుస్తాయని, కావున ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించి యాడికి పట్టణ ప్రజలు భక్తులు హాజరై తమ సలహాలు సూచనలు తెలియజేయవలసిందిగా కోరుతున్నామని మండల కన్వీనర్ గోర్తి రుద్రమ నాయుడు తెలియజేశారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న...

# ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల సందర్భంగా జగ్గయ్యపేట మండలం, గౌరవరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పట్టభద్రులను



నేరుగా కలుస్తూ ఆలపాటి రాజా కి తొలి ప్రాధాన్యత ఓటును 1 అంకెపై వేసి అత్య ధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం చేస్తున్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, గ్రామ సర్పంచ్ ముత్తవరపు పావని వెంకటేష్ మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మాజీ జెడ్పీటీసీ చిన్నప్పయ్యకు

# విదేశీయాన శుభాకాంక్షలు




**గోరంట్ల ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** పెనుగొండ నియోజక వర్గం రోద్దం మాజీ జడ్పి టిసి చిన్నప్పయ్య బుధవారం విదేశీయాన (అమెరికా) పర్య టనకు వెళుతున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్ గోరంట్ల మండల పరిధిలోని పాలసముద్రం క్రాస్ వద్ద ఆయనను కలిసి విదేశీ పర్యటన విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మైనార్టీ కార్యదర్శి షేక్ అజ్మతుల్లా, పాలసముద్రం నారా యణప్ప, బూదిలి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### అద్వానంగా ఉన్న రోడ్లు పనులుకై

## మంత్రిని కలిసిన నియోజకవర్గం

# తెలుగుదేశం నాయకులు

**సూళ్లూరుపేట ఫిబ్రవరి 12సూర్య న్యూస్ :** నియోజకవర్గ పరిధిలో అద్వానంగా ఉన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టే విధంగా కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా ప్రధాన



కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి, నాయుడుపేట పట్టణ అధ్య క్షుడు కందల కృష్ణారెడ్డి, నాయుడుపేట మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి అశోక్ రెడ్డి బుధవారం అమరావ తిలో ఆంధ్రప్రదేశ్ రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో రోడ్ల పరిస్థితి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని పట్టణ,పల్లె రోడ్డులన్నీ అధ్వానంగా తయారై ఇటు ప్రయాణికులు, అటు వాహనదారులు ఎన్నో ఇబ్బందులు గురవుతున్నారని స్వయంగా మంత్రి కి వివరించడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి వారితో మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రజల సౌకర్యార్థం తమ బాధ్యతని తెలిపి సూళ్లూరుపేట నియోజకవర్గం లోని రోడ్లను వీలైనంత త్వరగా మరమ్మత్తులు చేసే దిశగా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.

### స్థానిక సంస్థల ఎన్నికలలో గోండ్వానా సంక్షేమ పరిషత్

# బరిలోకి దిగటం ఖాయం

**చర్ల ఫిబ్రవరి 12 సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గోండ్వానా సంక్షేమ పరిషత్ బరిలో ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు



పాయం స్పష్టం చేశారు. చర్ల మండల కేంద్రంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెమ్ వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షు లు పాయం సత్యనా రాయణ మాట్లాడు తూ... స్వాతంత్రం సిద్ధించి 76 ఏళ్లు గడుస్తున్నా ఏజెన్సీ ప్రాంతాల ఆదివాసుల జీవన విధాన శైలి అభివృద్ధి ఏ మాత్రం మెరుగువడలేదని ఆదివాసీలు ఓట్లు వేసి చట్ట సభల్లోకి ప్రజా ప్రతినిధులను పంపిస్తున్నా ఆదివాసీలకు ఒరిగిందేమీ లేదని ఇంకా ఏజెన్సీలో మారుమూల ప్రాంతాల్లో రోడ్డు మంచి నీరు కరెంటు ఇంకా అనేక మౌలిక సమస్యలు కొట్టుమిట్టాడుతూనే ఉన్నాయని అన్నారు. ఏజెన్సీలో ఇంకా పోడు భూముల సమస్యలు పరిష్కారం కావడం లేదని, పెండింగ్ లో అనేక భూమి సమస్యలు ఉన్నాయని అందువల్ల స్థానిక సంస్థల ఎన్నికల్లో గోండ్వానా సంక్షేమ పరిషత్ తరవున అభ్యర్థులు బరిలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ ఆర్గనైజేషన్ జేఏసీ రాష్ట్ర నాయకులు ఇరప ప్రకాష్, బీరబోయిన శేఖర్, తోలం రామకృష్ణ, కారం రాజశేఖర్, శరెం సాయి కిరణ్ పాల్గొన్నారు.

# బండారు సంజీవ్ చొరవతో ర్యాలీ హై స్కూల్ గ్రౌండ్ అభివృద్ధి








**ఆత్రేయపురం ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :**

విష సర్పాల పాములతో భయభ్రాంతులతో గురవుతున్న ర్యాలీ హై స్కూల్ విద్యార్థులకు వారి తల్లితండ్రులకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో తనయుడు బండారు సంజీవ్ చొరవతో భయం తొలగనుందని ర్యాలీ కుటమి నాయకులు ఆనందం వ్యక్తపరిచారు. బుధవారం ర్యాలీ రామకృష్ణ జిల్లా ఉన్నత పాఠశాల హై స్కూల్ గ్రౌండ్ బాగు చేసే కార్యక్రమాన్ని జెసిపితో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాలీ హై స్కూల్ గ్రౌండ్ గత కొన్ని సంవత్సరాల నుండి ఎవరికి ఉపయోగపడని గడ్డి తుప్పలు మొలిచి విష సర్పాలకు నిలయంగా మారిందన్నారు. ఈ విషయాన్ని ఎన్నిసార్లు గత ప్రభుత్వ పెద్దలకు విన్నవించుకున్నప్పటికీ తూతూ మంత్రంగా పనులు చేసి వదిలేసేవారని పేర్కొన్నారు. అలా చేయడం వల్ల ఎక్కడి తుప్పలు అక్కడి యధావిధిగా వచ్చి విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతూ చదువు సాగించేవారున్నారు. ఇలాంటి పరిస్థితి ఏర్పడిన హైస్కూల్ ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనయుడు సంజీవ్ ఆకస్మికంగా హైస్కూల్ కు వచ్చి ఇక్కడ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఆయన ర్యాలీ పెద్దలు కూటమి నాయకులతో మాట్లాడి ర్యాలీ హైస్కూల్ గ్రౌండ్ పనులను జెసిపి మిషన్ తో చేపట్టి గ్రౌండ్ క్లియర్ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. అలాగే గ్రౌండ్ కి సంబంధించిన అభివృద్ధి పనులకు వెంటనే చర్యలు చేపట్టేలా చూస్తానని సంజీవ్ హామీ ఇచ్చారన్నారు. త్వరలోనే గత హై స్కూల్ పూర్వ వైభవం వస్తుందని ఆనంద వ్యక్తుపరిచారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పై

# అంగరంగ వైభవంగా ఉండాలి

**చంద్రగిరిఎమ్మెల్యే పులివర్తి నాని - భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలంటూ ఆదేశాలు**

**తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వాల్ పోస్టర్లను ఆవిష్కరణ**

**ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానంటూ భరోసా**

**చిన్నగొట్టిగల్లు ఫిబ్రవరి 12 సూర్య న్యూస్:** ఈ ఏడాదిలో జరిగే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను తలకోనలో అంగరంగ వైభవంగా జరపాలని ఎమ్మెల్యే పులివర్తి నాని





సంబంధిత అధికారులను ఆదేశిం చారు. బుధవారం ఎమ్మెల్యే పులివర్తి నాని తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి స్వామివారిని దర్శించుకు న్నారు. ఆలయ పండితులు వేదమం త్రో చ్చారణల నడుమ తీర్థ ప్రసాదాలను అందించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి మమత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పులివర్తి నాని బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఏడాది ఫిబ్రవరి 23 నుంచి 27 వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లు గతంలో కంటే భిన్నంగాను, ప్రత్యేకంగాను ఉండాలన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. భక్తుల రద్దీని క్రమబద్ధీకరించే విధంగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లను చేయాలన్నారు. సకాలంలో భక్తులకు రవాణా సౌకర్యాలను కల్పిస్తూ, విద్యుత్ కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. భోజన వసతులకు సౌకర్యార్థంగా తాగునీరు ఏర్పాట్లతో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.నూతనంగా కోనేరు నిర్మాణంతో పాటు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానంటూ భరోసా ఇచ్చారు.టిడిపి లీడర్ నిరంజన్ మాట్లాడుతూ భక్తులకు మెరుగైన సేవలు అందించే విధంగా అధికారులతో పాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వాలంటీర్లుగా స్వచ్ఛదంగా పనిచేసి తమ నాయకుడు ఎమ్మెల్యే పులివర్తి నాని అందించే సేవలకు తమ వంతు తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని కూటమి శ్రేనులతో కలిసి ఉత్సవ కమిటీ సభ్యులు తో తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

### ఆలయ బహిరంగ వేలంపాటలలో

# రాజకీయాలు..!

**ఆలయఆదాయానికి గండి..?**

**కొన్ని టెండర్ల వేలం వాయిదా లో 'కీ 'తిప్పిన అధికార పార్టీ నేత**

**మహానంది ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో సంవత్సరం కాల పరిమితికి సంబంధించి బహిరంగ వేలాలు బుధవారం నాడు ఆలయ కార్యాలయం



ప్రక్కన ఉన్న పోచా విశ్రాంతి భవనంలో ఆలయ ఈఓ నల్లకాల్వ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభం కావలసిన వేలాలు 12గంటల తరువాత ప్రారంభ మైనాయి. అయితే కొన్ని టెండర్ లు వాయిదా వేయాలని అధికార పార్టీ ఒక కీలక నేత హుకుం జారీ చేసినట్లు సమాచారం.ఆలయ టెండర్ లలో ఎన్నడూ లేని విధంగా రాజకీయ నాయకుల జోక్యం ఎక్కువైందని స్థానికుల వాదన.టెండర్ లు నిర్వహించడానికి ఇంత రచ్చ జరిగితే రాజకీయ రంగు పులుముకున్న ఆ ప్రయివేట్ టెండర్ ల నిర్వహణ తో భక్తులకు కష్టాలు తప్పవేమో అని, టెండర్ దారులు ఆలయ నిబంధనలకు లోబడి నిర్వహిస్తారో లేదో అని స్థానికుల్లో చర్చనీయాంశంగా మారింది.మొత్తానికి బహిరంగ వెలాలు వాయిదా పడ్డాయి అని ఒక సారి, మళ్ళీ సీల్ టెండర్ లలో ఎక్కువ ఏది కోడ్ చేసింటే అది అని,మరొకసారి ఆలయ ఈఓ టెండర్ లు వాయిదా వేయాలని కోరుతూ లెటర్ వ్రాసి టెండర్ దారులు ఇవ్వాలని అనడం,చాలా సమయం నేతలతో అధికారులు చర్చించడం తీవ్ర విమర్శలకు దారితీసింది.బహిరంగ వేళాలు సజావుగా జరిగివుంటే ఆలయ ఆదాయానికి మరింత మొత్తం ఆదాయం పెరిగేది అని టెండర్ లకు వచ్చిన వారి వాదన.రాజకీయ, నాటకీయ పరిణామాల నేపథ్యంలో కొబ్బరికాయలు,అభిషేకం పూజ సామాగ్రి నిర్వహణ సంవత్సరం కాలపరిమితి హక్కు మురళీ అనే వ్యక్తికి 60లక్షల100 రూపాయలకు దక్కింది. నవగ్రహాల వద్ద దీపములు అమ్ము హక్కు సంవత్సరానికి గాను టీ. నాగరాజు నకు 45 లక్షలకు టెండర్ హక్కు పొందారు. ఆలయం వద్ద సెల్ ఫోన్ లు భద్రపరుచుటకు ఒక సంవత్సరం కాల పరిమితికి గాను నాగేంద్ర ఇరవై ఒక్క లక్ష 96 వేలకు టెండర్ దక్కించుకున్నారు.ముఖ్యంగా టోల్గేట్ల నిర్వహణ టెండరు, కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకునే హక్కు, చెప్పులు బద్రపరుచు హక్కు, మరుగుదొడ్ల నిర్వహణ టెండర్లు వాయిదా పడ్డాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి.ఏ ఈ ఓ వై .మధు, ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, మల్లికార్జున, నీలకంఠం రాజు , నాగ మల్లయ్య ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగిల్ టెండర్ ఇసుక విధానం వద్దు

**: సొసైటీ విధానమే ముద్దు**

**చర్ల ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** సింగిల్ టెండర్ ఇసుక విధానం వద్దు – సొసైటీ విధానమే ముద్దు అని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు



బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పాత విధానం వద్దని నాటి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో 2014లో ప్రజలకు అనుకూలంగా అందరికి ఇసుక అందే విధంగా ఇసుక పాలసీ విధానం తీసుకున్న విషయం అందరికి తెలిసిందే. ఈ విధానం ద్వారా ఒక క్యూబిక్ మీటర్ ఇసుకకు ప్రభుత్వం ధర రూ.650లు కాగా, సొసైటీకి ప్రభుత్వం ఇచ్చే ధర రూ. 220లు ఉన్నదని తెలిపారు. నాటి విధానానికి ఆ రేటు సరిపోతుంది కానీ పెరిగిన ధరలకు పాత విధానం వరంగా సొసైటీలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. నేటి ప్రభుత్వం మళ్లీ గతంలో ఉన్నట్టు సింగిల్ టెండర్ ఇసుక విధానం తీసుకొస్తామని అంటుందని దీని వల్ల దాదావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొన్ని వందల గిరిజన కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడతారని గిరిజన సొసైటీల ప్రజలకు అన్యాయం జరుగుతుందని ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ ద్వారా ఒక క్యూబిక్ మీటర్ ప్రభుత్వం ధర రూ.800లు పెంచుతూ గిరిజన సొసైటీలకు రూ.600లు వెచ్చించే విధంగా ఉండాలని దీని వల్ల అదనపు బకెట్లు వెళ్లే అవకాశ ముండదని ఐటీడీఏ 3 లేదా 4సొసైటీలను పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని నిర్వహణ చేసి గిరిజనులకు వ్యాపారం పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు.

# అటవీశాఖ అధికారులు జాడలేదు..!

**ఫారెస్ట్ చెక్ పోస్ట్ కు గంతలు..!..మొక్కు బడి గా నాలుగు రోజులు తనిఖీలు చేసి గాలికి వదిలేసిన వైనం..?**

**తూర్పుగోదావరి/ దేవీపట్నం ఫిబ్రవరి 12 సూర్య న్యూస్:**











అంమొక్కు బడి గా నాలుగు రోజులు తనిఖీ లు చేసి గాలికి వదిలేసిన వైనంతర జిల్లాల ఫారెస్ట్ చెక్ పోస్ట్ గా ఉన్న ఉప్పయ్యపాలెం చెక్ పోస్ట్ ను హంగు ఆర్భటాలతో పచ్చని తోరణాలు కట్టి ప్రారంభించి మొక్కు బడి గా నాలుగు రోజులు తనిఖీ లు చేసి గాలికి వదిలేసిన వైనం దేవీపట్నం మండలం లో చోటుచేసుకుంది రెండు జిల్లాలకు సరిహద్దు ప్రాంతం గా ఉన్న ఉప్పయ్యపాలెం గ్రామాన్ని దాటి నిత్యం పదుల సంఖ్యలో భారీ వాహనాలతో మారుజాతి కలప మాటున విలువైన టేకు కలపను కొందరు స్మగ్లర్లు దోచుకుపోతున్నారు. అధికారులు మాత్రం తెలియనట్లు వ్యవహరిస్తూ కాసులు మూట కట్టుకుంటున్నారన్న విషయం మండలం లో గుసగుసలు గా వినిపిస్తున్నాయి.అటవీశాఖ అధికారులు పహారా కాస్తున్నామని అటువంటివి ఏమీ జరగటం లేదు అంటూ పై అధికారులకు నివేదికలు సమర్పిస్తున్నారని కొందరి నోట వినికిడి.దేవీపట్నం మండలం చొప్పకొండ, పాముగండి పంచాయితీల నుండి అటవీ మారు జాతి కలపను స్మగ్లర్లు రాత్రి వేళల్లో తరలిస్తున్నారు. గిరిజనులకు నుండి కొండపోడ్ల నెపం తో కలపను తక్కువ ధరకు కొనుగోలు చేసి,తమ భూమి ని శుభ్రం చేసి పంట వేసుకునేలా శుభం చేస్తామని చెప్పి పదుల సంఖ్య వయస్సు ఉన్న వృక్షాలను నరికి రహస్య రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసుకుని తరలిస్తున్నారు.మైదాన ప్రాంతాన్ని దాటాలంటే తప్పనిసరిగా ఉప్పయ్యపాలెం ఫారెస్ట్ చెక్ పోస్ట్ ను దాటాలి.కలపను తరలిస్తున్న వాహనాలను జనసైనికులు ఆపి ప్రశ్నించగా పై స్థాయి నుండి పెద్ద పెద్ద వాళ్ళతో ఒప్పందం కుదుర్చుకున్నామని కలప స్మగ్లర్లు తెలియజేసారు.గతంలో దిన పత్రికల్లో ప్రచురితమైన వార్తల వలన అప్పటికప్పుడు చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసారు.మామూళ్ల మైకం లో పడి అధిక లోడ్ తో వెళ్తున్న వాహనం సైతం ఖాళీ గా వెళ్తుందన్నట్టు చూసి చూడనట్టు తమ ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తున్నారు ఫారెస్ట్ అధికారులు. ఈ విషయం లో సబ్ డిఎఫ్ఓ గారు తగు విచారణ చేపట్టి అటవీ సంపదను కాపాడాలని దేవీపట్నం మండల జనసేనా అధ్యక్షుడు రాయుడు మరియు మండల కమిటీ న్యాయకులు కోరుచున్నాను.

### వాహనాచోదకులు రహదారి భద్రత

# నియమాలు పాటించాలి

**సరైన అవగాహన లేకపోవడం నిర్లక్ష్యం**

**మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు**

**రహదారి భద్రత నియమాలు ఖచ్చితంగా పాటించాలి**





**రాజమహేంద్రవరం (సిటీ )ఫిబ్రవరి 12 సూర్య న్యూస్:-** వాహనాలు నడిపేవారు జాగ్రత్తగా తమ వాహనాలు నడపాలని వక్తలు పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవం 2025 నగరంలో కోటిపల్లి బస్టాండ్ వద్ద రవాణా శాఖ, కార్మిక సంఘం నాయకులు బాక్స్ ప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎం వి.ఐ) ఎం. రవికుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు 80 శాతం కారణం మానవ తప్పిదాలనే అన్నారు. వాహనాచోదకులు రహదారి భద్రత నియమాలు పాటించకపోవడం వల్ల సరైన అవగాహన లేకపోవడం నిర్లక్ష్యం మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్లు ధరించాలనీ కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత పాటించాలన్నారు. ట్రాఫిక్ ఎస్ఐ పి. శ్రీనివాస్ మాట్లాడుతూ రాత్రులు తిరిగే ఆటోలు నడిపే డ్రైవర్లు తమ వద్ద పోలీసులు ఇచ్చే గుర్తింపు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆటోలు అద్దెకు ఎవరికి ఇవ్వొద్దన్నారు. రాత్రి సమయంలో అనుమానాస్పదంగా ఉండే వారికి ఆటోలో ఎక్కించుకోవద్దని హితవు పలికారు. గంజాయి , బ్లేడ్ బ్యాచ్ లు ఎవరైనా కనబడితే పోలీస్ శాఖకు తెలపాలన్నారు. వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. నగరంలోకి ఇతర ఆటో డ్రైవర్లు వస్తారని వారిని దృష్టిలో ఉంచుకొని అనుమానాస్పదంగా ఎవరైనా కనబడితే అధికారులకు తెలపాలని బాక్స్ ప్రసాద్ తెలిపారు. జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు భాగంగా వ్యాన్ డ్రైవర్లకు , కోటిపల్లి బస్టాండ్ రైల్వే స్టేషన్ వద్ద ఉన్న పలు ఆటో స్టాండ్ల యూనియన్ ఆటో ఓనర్లు, డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.

### వేపలవాగు పరిసర ప్రాంతాలు పరిశీలించిన

# కౌన్సిలర్, వైసీపీ పట్టణ అధ్యక్షులు వట్టెం మనోహర్

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** పట్టణంలోని వేపలవాగు పరిసర ప్రాంతాలను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ మరియు జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షులు





వట్టెం మనోహర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలోని 2వార్డు, 5,6,7,9 వ వార్డు పరిధిలో ప్రవహిస్తున్న వేపల వాగు పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుందని తెలిపారు. అదేవిధంగా స్థానిక ప్రజలు దోమల బెడదతో అనేక ఇబ్బందులు పడి అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ఇటీవల భారీ వర్షాల కారణంగా వేపల వాగు కు వరద నీరు చేరడంతో ప్రాంత ప్రజల ఇళ్లలోకి వరద నీరు చేరి ఆస్తి నష్టం జరిగిందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు స్థానిక ప్రజలకు ఎటువంటి ఆర్థిక సహాయం చేయలేదని తెలిపారు. వేపలవాగు లో పారిశుధ్య పనులు చేయకుండా ఉండటంతో స్థానికులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. నేను స్థానిక 5వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గా ఉన్నప్పటికీ మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ కు పలుమార్లు పిర్యాదు చేసిన ఫలితం శున్యమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వేపల వాగు సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ గారికి అదేవిధంగా మున్సిపల్ డి ఈ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే వేపలవాగు ప్రాంతాన్ని పరిశీలించి పారిశుధ్య సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

# శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం అభివృద్ధికి రూ.5,01,116/-

**ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం విరాళం**

**గుంతకల్లు ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానం లో ప్రథమ వార్షికోత్సవాలు పురస్కరించుకొని స్వామివారి విగ్రహ ప్రతిష్ట జరిగి సంవత్సరం కాలం అయి నందు వలన 5 రోజుల బ్రహ్మోత్స వాలలో మహా సుదర్శన హెూమం లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం గ్రామ రథోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగినది. అనంతరం గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి అమ్మవార్లకు సేవకు ఆలయ అభివృద్ధి కొరకు 5,01,116/- రూ ఇవ్వడం జరిగినది. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉపాలయాల సందర్శించి పూర్ణకుంభంతో సన్నాయిమేల తాళాలతో ఎమ్మెల్యే జయరామ్ కి ఆలయ ట్రస్ట్ తరుపున స్వాగతం పలుకుతూ సుదర్శన మహా సుదర్శన హెూమం లో పూర్ణ హారతి అనంతరం ఆలయ వ్యవస్థాపకులు ధర్మకర్త అయిన తలారి పరుశు రాముడు శకుంతలమ్మ దంపతులకు 5,01,116/- రూ ఎమ్మెల్యే జయరాం కుటుంబ సభ్యులతో కలిసి అందజేయడం జరిగినది. ఇంత పెద్ద ఎత్తున రాతి దేవస్థానం నిర్మించి మహా క్షేత్రాన్ని నెలకొల్పినందుకు ఆలయ వ్యవస్థాపకులకు ధర్మకర్తలైన దంపతులకు సన్మానం చేయడం జరిగినది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత పవిత్రమైన దేవస్థానం నిర్మించి ఎంతో మందికి ఆధ్యాత్మిక దైవ జ్ఞానాన్ని పెంపొందిస్తున్నందుకు దేవస్థానములో స్వామి అమ్మవారిని చూస్తూ ఉంటే ఎంతో తేజస్వంతంగా ఎంతో మనసుకి





తెలియని ఆనందాన్నిస్తుందని ఈ దేవస్థానం తిరుపతిలో వెంకటేశ్వర స్వామి నీ చూసినట్లుగా ఉందని అంతటి క్షేత్రం ఉంటుందని అన్నారు. అనంతరం పరశురాముడు మాట్లాడుతూ చాలా సంతోషం జయరామ్ ఆలయ అభివృద్ధిలో భాగస్వామి అయినందుకు ఎమ్మెల్యే అన్నా వదినలను స్వామి అమ్మవారి పట్టు వస్త్రాలతో సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది. కుటుంబ సభ్యులకు అందరికీ లక్ష్మీనారాయణ స్వామి కృపా కటాక్షాలు ఉంటాయని ఉండాలని మనసారా దేవుని కోరుకుంటున్నా మనీ అన్నారు.అలాగే పట్టణ ప్రముఖులు పెట్రోల్ బంక్ అధినేత దేవేంద్రప్ప దేవి దంపతులు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయంగా 5,01, 116 రూ ఇవ్వడం స్వామి అమ్మవార్ల వస్త్రాలతో సన్మానం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు ఇవ్వడంచేయడంజరిగినది.వీరికి వీరి కుటుంబానికి లక్ష్మీనారాయణ దివ్య ఆశీస్సులు ఉండాలని మనసారా కోరుకుంటున్నామని అన్నారు.పట్టణ ప్రముఖ డాక్టర్ శివాని లక్ష్మీనారాయణ దంపతులు నిత్య అన్నదాన సేవకు ఒక లక్ష 16 రూ ఇవ్వడం వీరికి స్వామి అమ్మవారి జరిగింది. దంపతులకు సన్మానం చేసి తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగినది కుటుంబానికి ఆ దేవదేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు.మల్లికార్జున సైకిల్ స్టోర్ రామకృష్ణ లక్ష్మీదేవి దంపతులు ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం ఇవ్వడం జరిగినది. ఇనుగూరు శంకర్ నారాయణ దంపతులు ఇటుకల బట్టి లక్ష్మన్న దంపతులు జితేంద్ర మేదర సంఘం డాక్టర్ రమణా దాదాపుగా 30 మంది పైగా ముందుకు రావడం జరిగినది.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవారి ఆశీస్సులు పొందినందుకు ఆలయ కమిటీ తరఫున కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణస్వామి, నాయకులు, కార్యకర్తలు ,బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆలయం ట్రస్ట్ కమిటీ సభ్యులు అధ్యక్ష కార్యదర్శులు స్వామి అమ్మవారి భక్తాదులు మహిళలు పెద్ద సంఖ్యలోపాల్గొనడం జరిగినది.

## పండుగ వాతావరణం లో ఎస్డబ్ల్యూపిసి షెడ్ల

# ప్రారంభోత్సవం జరగాలి

: డిఎల్పిఓ వీరభద్రప్ప

**చిప్పగిరి ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** పండగ వాతావరణం లో ఎస్డబ్ల్యూపిసి షెడ్ల ప్రారంభోత్సవం జరగాలని డిఎల్పిఓ వీరభద్రప్ప ఆదేశించారు. బుధవారం మండల







కేంద్రమైన చిప్పగిరి, నెమకల్లు, నగరడోన గ్రామాల సచివాల యాల్లో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎస్డబ్ల్యూపిసి షెడ్ లను పరిశీలించి, షెడ్ పరిసర ప్రాంతాల్లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అధికంగా మొక్కలను పెంచే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో హౌస్ టాక్స్ లను 100% పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. నిమ్మకల్ గ్రామంలో సచివాలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న షాపులను ప్రజలకు ఇబ్బంది లేకుండా క్రమబద్ధీకరించి, గ్రామ పంచాయతీ అభివృద్ధికి తోడ్పడే విధంగా చూడాలన్నారు. ఈనెల 15న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో పండుగ వాతావరణం లో ఎస్డబ్ల్యూపిసి షెడ్లు ప్రారంభించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. వేసవికాలం ప్రారంభమవుతున్నడంతో గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డి బాలన్న, పంచాయతీ కార్యదర్శులు ప్రమీల, జయరాం నాయక్, నరసింహులు పాల్గొన్నారు.

## ఘనంగా బాపురం...

# శ్రీ బసవేశ్వరస్వామి రథోత్సవం

**హాలహర్వి ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** మండలంలోని బాపురం గ్రామంలో బసవేశ్వరస్వామి రథో త్సవం బుధవారం అంగరంగ వైభవం జరిగింది. ఉదయం 3



గంటలకు మహారుద్రాభిషేకం,5 గంటలకు బసవేశ్వరస్వామి పూజలో జరిగాయి. సాయంత్రం స్వామివారి రథాన్ని ఆలయం నుంచి భక్తుల హర్షధ్వానాల మధ్య ముందుకు లాగారు. పచ్చలపల్లి గ్రామం నుండి పెద్దహారం తీసుకొచ్చి జాతరకి వేశారు. అలాగే ఈ కార్యక్రమానికి ఆంధ్ర, కర్ణాటక నుండి భక్తులు భారీగా తరలి వచ్చారు. వేడుకల్లో ఆలూరు ఎమ్మెల్యే భూషనే విరూపాక్షి పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు రామరెడ్డి .వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శిలు అర్ధగిరి శ్రీనివాసులు,మండల యూత్ అధ్యక్షులు గంగాధర ,నాయకులు చెన్నప్ప,పాల్ రెడ్డి, వీరభద్ర గౌడు,గుండయ్య స్వామి ,తిమ్మనగౌడ్,శివ గౌడ, రవి గౌడ, నాగన్న ,సోమన్న రవి,గోవర్ధన, కృష్ణ , గోపాల్ , రామయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి సంఘటన జరగకుండా ఎస్సై చంద్ర పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## బీసీలకు ఇచ్చిన హామీలను

# కూటమి ప్రభుత్వం అమలు చేయాలి

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పి. మురళీకృష్ణ

**కర్నూలు ఫిబ్రవరి 12సూర్య న్యూస్ :** ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోడుమూరు మాజీ ఎమ్మెల్యే, టిటిడి బోర్డు



మాజీ సభ్యులు, పి మురళి కృష్ణ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో డిసిసి అధ్యక్షులు మురళీకృష్ణ గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గెలిచి ఆరు నెలలు గడిచిన 143 బీసీ కులాలు ఉన్నాయని ఏ ఒక్క కులానికి న్యాయం జరగలేదని బీసీలకు అన్యాయమే జరిగిందని కూటమి ప్రభుత్వం గెలిచాక బీసీ డిక్లరేషన్ ఇచ్చిన హామీలు ఏవి అమలు చేయలేదని కూటమి ప్రభుత్వం దివ్యాంగులను, వృద్ధులను, పెన్షన్ల రీవెరిఫికేషన్ పేరుతో ప్రభుత్వ ఆసుపత్రి చుట్టూ ఉదయం, సాయంత్రం తిప్పుతున్నారని గత 20, 30 సంవత్సరాలుగా ఉన్న పెన్షన్లను రివెరిఫికేషన్ పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని గత టిడిపి ప్రభుత్వంలో ఇచ్చిన పెన్షన్లను రీ వెరిఫికేషన్ చేయడం ఏంటని ప్రశ్నించారు. గతంలో డాక్టర్లు పరీక్షలు చేసే సర్టిఫికెట్ ఇచ్చి ఉంటారని మరి వారిని ప్రభుత్వ ఆసుపత్రికి పిలిచి ఇబ్బందులకు గురి చేయవద్దని చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞప్తి చేశారు. బీసీలకు 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి నెలకు 4000 రూపాయలు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారని, బీసీల కోసం ప్రత్యేక చట్టం బీసీ కార్పొరేషన్ ద్వారా ఐదు సంవత్సరాలలో లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని హామీ ఇచ్చారని బీసీలకు రాజకీయ ప్రాధాన్యత నామినేట్ పదవులలో 34 శాతం రిజర్వేషన్ అన్నారని చట్టసభలకు బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నారు. తక్కువ జనాభాతో ఎన్నికల్లో పోటీ చేయలేని వర్గాలకు నామినేషన్ల ద్వారా రాజకీయ భాగస్వామ్యం కల్పిస్తామని బీసీల ఆర్థిక అభివృద్ధి ఉపాధి ప్రోత్సాహకాలు పునరుద్ధరిస్తామని దామాషా పద్ధతిలో కార్పొరేషన్లకు నిధులు కేటాయించి స్వయం ఉపాధికి ఐదేళ్లలో పదివేల కోట్ల రూపాయలు వ్యయం చేస్తామన్నారు. 5000 కోట్లతో ఆదరణ పథకాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని యాదవులకు, కురుబలకు అత్యాధునిక ప్రమాణాలతో గొర్రెల పెంపకం యూనిట్ల స్థాపనకు రాయితీలు, గొర్రెలు, మేకల పెంపకం యూనిట్లకు చేయూత ఇస్తామన్నారు. చేనేత ఉత్పత్తులపై రియంబర్స్ చేస్తామని, పవర్లూమ్ లకు 500 యూనిట్లకు, హ్యాండ్ లూమ్ లకు 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ దేవాలయాలలో పనిచేసే నాయి బ్రాహ్మణులకు 25 వేల వేతనం, షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు అన్నారని అవి ఎక్కడ అమలు కావడం లేదని మోసపూరిత వాగ్దానాలు చేసినట్లయితే పెద్ద ఎత్తున కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రజల పక్షాన నిలబడి నిరసన చేస్తామని, ఎన్నికల ముందు వాగ్దానాలు చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి ఆరు నెలలు గడిచిందని ఈ ఆరు నెలలు ఏమి చేయలేదని రాబోయే రోజుల్లో బీసీలకు అన్యాయం చేయకుండా న్యాయం చేయాలని మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు మాట్లాడుతూ బీసీలకు ఎన్నో పథకాలు ఇస్తామని ఎన్నికల ముందు ఎన్నో వాగ్దానాలు చేసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , నారా లోకేష్ పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు మా ప్రభుత్వం వస్తే సంవత్సరానికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఫిబ్రవరి వచ్చిందని కానీ విడుదల చేయలేదని బీసీ మహిళలకు 3 లక్షల నుండి పది లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామన్నారని అవి అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఉచిత బస్సు ప్రయాణం అన్నారు ఇంతవరకు అమలు చేయలేదని హామీలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆంధ్రప్రదేశ్లో బీసీ కులాలు 45 శాతం ఉండారని పక్క రాష్ట్రాలలో 42 నుంచి 45% రిజర్వేషన్లు ఇస్తుంటే మన రాష్ట్రంలో 34 శాతం అమలు చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమని, అలాగే నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని, అలాగే బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని వారికి ఎలాంటి ఆర్థిక సహాయం చేయడం లేదని వడ్డెర్లకు కానీ రజక కులస్తులకు కానీ ఒక ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదని బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో తప్ప ఇతర ప్రభుత్వాలలో అన్యాయం జరుగుతుందని సాంబశివుడు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్ సి బజారన్న , మైనార్టీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ పాల్గొన్నారు.

# ఏబీఎన్ ఆంధ్రజ్యోతి అబద్ధపు కథనాలు: కాకాణి

### మీడియా వాస్తవాలు తెలుసుకొని ప్రచురించాలి

**నెల్లూరు ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ :** టిడిపి, పచ్చ మీడియా ప్రచారం చేస్తున్న అబద్ధపు కథనాల వల్ల వ్యక్తిత్వ హననం జరుగుతుందని మండిపడ్డ మంత్రి కాకాణి. బుధవారం తన కార్యాలయంలో పత్రిక విలేఖలు సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016లో రామదాసుకండ్రిక భూముల నష్ట పరిహారాన్ని రైతుల నుండి సోమిరెడ్డి ఏ విధంగా కొట్టేయడానికి స్కెచ్ వేశాడో ఆధారాలతో సహా మీడియాకు వివరించిన .రామదాసు కండ్రిక భూములకు సంబంధించి, రైతులకు మార్కెట్ విలువ కన్న 10 శాతం ఎక్కువ ఇప్పించి, న్యాయం చేశామన్నరు. సోమిరెడ్డి అవినీతి వల్ల సర్వేపల్లిలో పరిశ్రమలు రావడానికి భయపడుతున్నాయనిఅభిప్రాయపడ్డరు. రైతుల నుండి ఖాళీ చెక్కులపై సంతకాలు తీసుకొని ప్రభుత్వం నుంచి వచ్చిన నష్టపరిహారాన్ని సోమిరెడ్డి జేబులో వేసుకున్నాడ ని ఆరోపించారు. 2016లో రామదాసు కండ్రిక భూములలో జరిగిన అవినీతి కార్యక్రమం నుండి ఇప్పటి వరకు జరిగిన అన్ని విషయాలలో కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సిబిఐ ద్వారా చంద్రబాబు విచారణ జరిపించగలడా అని సవాల్ విసిరారు. సిబిఐ విచారణ చేపడితే సోమిరెడ్డి జైలుకు వెళ్లడం ఖాయం అని జోష్యం చెప్పారు. టిడిపికి మద్దతుగా ఉన్న పత్రికల్లోనే సోమిరెడ్డి అక్రమాల గురించి ఆనాడూ కథనాలు పుంకాలు పుంకాలుగా వచ్చాయి అని తెలిపారు. సోమిరెడ్డి నన్ను రాజకీయంగా ఎదుర్కోలేక నాపై, నా




కుటుంబసభ్యులపై ఆరోపణలు చేస్తూ, అసత్య ప్రచారాలు చేస్తున్నాడు అని చెప్పారు. నాపై సోమిరెడ్డి 17 విజిలెన్స్ ఎంక్వరీలు వేయించాడు..ఏ ఒక్కటి రుజువు చేయలేక, తప్పుడు కేసులు పెట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు అని వివరించాడు. సోమిరెడ్డి లాంటి అవినీతిపరుడు పెట్టించే కేసులకు భయపడేది లేదు అన్నారు. సోమిరెడ్డి అవినీతి, అక్రమాలపై ప్రశ్నించడంలో తగ్గేదేలే..అని తెలిపారు. సర్వేపల్లిలో క్రిబ్కో పరిశ్రమ వెళ్లిపోవడానికి సోమిరెడ్డి అవినీతియే కారణం అని తెలిపారు. సర్వేపల్లిలో పరిశ్రమల ద్వారా వచ్చే ఉపాధి కన్న, సోమిరెడ్డికి వచ్చే కమీషన్లపైనే దృష్టి. పెట్టారన్నారు. కమీషన్ల కోసం సోమిరెడ్డి పరిశ్రమలు రాకుండా అడ్డుకుంటున్నాడు. సర్వేపల్లిలో సోమిరెడ్డి ఇసుక, మట్టి, గ్రావెల్, మద్యం, ఉద్యోగ నియమకాలు ఏది విడిచి పెట్టకుండా సంపాదిస్తున్నాడు, జిల్లాలో ఉద్యోగుల బదిలీల్లో లక్షల రూపాయలు దండుకుంటున్న ఏకైక నాయకుడు సోమిరెడ్డి అని తెలిపారు. టీడీపీ హయాంలోనే రామదాసు కండ్రిక భూముల్లో అవినీతి జరిగింది.. దాని మీద విచారణ జరిపే దమ్ము చంద్రబాబుకి కూడా లేదు. అని చెప్పారు. చిన్న పరిశ్రమల నుండి పెద్ద తరహా పరిశ్రమల వరకు సోమిరెడ్డికి కమీషన్లు ఇస్తే తప్ప, సర్వేపల్లిలో పరిశ్రమలు పెట్టేందుకు అవకాశం లేదు. రామదాసు కండ్రిక భూముల విలువ 238 కోట్లు అంటూ సోమిరెడ్డి, టిడిపి పచ్చ మీడియాలో చేస్తున్న ప్రచారంలో 10 శాతం భూములు కేటాయించిన కంపెనీకి చెల్లిస్తే, భూములు వెనుకకు ఇచ్చేందుకు ఆ కంపెనీ సిద్ధంగా ఉంది అని చెప్పారు. సర్వేపల్లిలో సోమిరెడ్డి ఆగడాలతో పారిశ్రామిక ప్రగతికి నిరోధం ఏర్పడంతో పాటు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుంది అని చెప్పారు.

## తాగునీరు, పారి శుధ్యంపై

# ప్రత్యేక దృష్టి సారించండి

### తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి సంపద సృష్టిపై అవగాహన కల్పించండి


**నంద్యాల ఫిబ్రవరి 12 సూర్య న్యూస్** జిల్లాలో తాగునీరు, పారి శుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి స్వచ్ఛత పాటించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం



కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో తాగునీరు, పారి శుధ్యం, స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ గ్రీన్ లీఫ్ రేటింగ్ తదితర అంశాలపై సంబంధిత అధికారు లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో తాగునీరు, పారి శుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి సంపద సృష్టించే అంశాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటి నుండి సేకరించిన తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడంతో పాటు తడి చెత్తతో వర్మీ కంపోస్టు, పొడి చెత్తతో పేపర్ ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేసే సంపద తయారీ కేంద్రాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సమగ్ర రక్షిత మంచినీటి పథకాలలో నిర్వహణ లోపం లేకుండా క్లోరినేషన్ చేసిన నీటినే సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పైప్ లైన్లలో మరమ్మత్తులు, ఇతర రిపేర్లు ఏమైనా ఉంటే 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసి కిచెన్ గార్డ్ ప్రమోట్ చేసేందుకు గుర్తించాలన్నారు. అగ్రికల్చర్, హార్టికల్చర్ ఏపీసిఎన్ఎఫ్ ల భాగస్వామ్యంతో కిచెన్ గార్డ్ ల పెంపకం ముమ్మరంగా చేపట్టాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 15వ తేదీ మూడవ శనివారం ప్రతి కార్యాలయం, ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ స్థలాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛగ్రీన్ లీఫ్ రేటింగ్ కు సంబంధించి పర్యాటక ప్రదేశాలు, హెూటల్స్ అసోసియేషన్ లతో సమావేశాలు నిర్వహించి డాక్యుమెంట్ తయారు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సమాధి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# శ్రీశైల గిరిప్రదక్షిణ

**శ్రీశైలం (దేవస్థానం )ఫిబ్రవరి 12సూర్య న్యూస్** : పౌర్ణమి సందర్భంగా దేవస్థానం శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నది. బుధవారం సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్ల మహామంగళహారతుల అనంతరం ఈ గిరిప్రదక్షిణ ప్రారంభవుతుంది. ఆలయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధరమండపం, అంకాళమ్మ ఆలయం, నంది మండపం, బయలు వీరభద్రస్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయ రహదారిపైకి




చేరుకుంటుంది. అక్కడి నుండి సారంగధర మఠం మీదుగా నాగ హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్దకు చేరుకుంటుంది. హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషాసురమర్ధిని, రుద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనంలోకి చేరుకుంటుంది. రుద్రవనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగుస్తుంది. శ్రీశైల క్షేత్రములోని ప్రాచీనమఠాలను, ఆలయాలను భక్తులచేత దర్శింపజేయిస్తూ వారిలో భక్తిభావాలను మరింతగా పెంపొందింపజేయాలని, అదేవిధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించడం జరుగుతోంది. గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులందరికీ ప్రదక్షిణానంతరం శ్రీస్వామివార్లదర్శనం కల్పించబడుతోంది.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటికి ఓటేసి గెలిపించాలి అని

# కోరిన టీడీపి నాయకులు

**చిలకలూరిపేట ఫిబ్రవరి 12సూర్య న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజా కు మద్దతు తెలియజేసి ఓటు వేసి గెలిపించాలని మంగళవారం నాడు రూరల్ మండల పరిధిలోని మురికి పూడి ,పసుమర్తి గ్రామాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లను కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపి నాయకులు మాట్లాడుతూ కృష్ణా,గుంటూరు ఉమ్మడి జిల్లాలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ



అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేస్తున్నారని తమ అమూల్యమైన ఓటును అలపాటి రాజేంద్రప్రసాద్ కు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అలపాటి రాజేంద్ర ప్రసాద్ కు ఓటు వేయాలని కోరుతూ ఆయా గ్రామాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు కూడా ఓటు అభ్యర్థించారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జవాజి మదన్మోహన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరి సదాశివరావు ,రిటైర్డ్ టీచర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మక్కిన నరసింహారావు ,నాగ పూర్ణ చంద్రరావు,చౌదరి మురికిపూడి పసుమర్రు గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షిరిడిసాయి 8వ వార్షికోత్సవం సందర్భంగా..

# ఆయన కమిటీ సభ్యులు పూలమాలతో ఘన స్వాగతం

### రామసేన, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు...ఆలయాల అభివృద్ధి, ప్రజా సేవ కోసమే రామసేన సంస్థను స్థాపించాను


**తూర్పుగోదావరి /గోకవరం ఫిబ్రవరి12 సూర్య న్యూస్:**



హిందూ ధర్మ పరిరక్షణ, ఆలయాల అభివృద్ధి, ప్రజా సేవ కోసమే విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సంస్థను స్థాపించినట్లు రామసేన అధ్యక్షులు బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన తొలిత కోరుకొండ మండలం బొల్లెదుపాలెం గ్రామంలోని షిరిడి సాయిబాబా 8వ వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన కమిటీ సభ్యులు పూలమాలతో ఘన స్వాగతం పలికారు ఆలయంలో సాయిబాబాను దర్శించుకున్నారు. అన్న సమారాధన కార్యక్రమానికి 10,116 రూపాయలు విరాళాన్ని కంబాల శ్రీనివాసరావు కమిటీ సభ్యులు అందజేశారు. అనంతరం రాజనగరం మండలం నరేంద్రపురం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ త్రిమూర్తులు స్వామి 78వ కల్యాణ మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంబాల శ్రీనివాసరావు హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు,



గ్రామస్తులు, మహిళలు ఆయనకు హారతులు పట్టి, పూలమాలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న సమారాధన కార్యక్రమానికి 1,00,000 (లక్షా రూపాయలు) విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మూడు నియోజకవర్గాల్లో పురాతన, నూతన ఆలయాల అభివృద్ధి కృషి చేయడం జరిగిందన్నారు. ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి రావడం జరిగిందని, తన రామసేన సంస్థ ద్వారా ప్రతినెల పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ, హాస్పిటల్లో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ, చేస్తున్నామని అలాగే పేదల వైద్య ఖర్చులకు ఆర్థికంగా సహాయ చేయడం, ఇలా 14 రకాల సేవా కార్యక్రమాలు ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. పేద, మధ్యతరగతి



మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటుకు సహకారం అందిస్తానన్నారు. రాజానగరం నియోజవర్గంలోని గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని, ఎవరికీ ఏ కష్టం వచ్చినా తన వద్దకు వస్తే వారి కష్టాన్ని తీర్చడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామంలోని శ్రీ దేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథ రావు శర్మ, కట్టా కళ్యాణ్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ ఉంగరాల మణిరత్నం, బీజేపీ దళిత యువత ఆ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల యువత పాల్గొన్నారు.